ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212· 74343

ఎడిటర : నార్ల వెంకటేశ్వరరావు

123080

సంపుటి 14 సంచిక 201 | విజయవాడ, జనవరి 23, 1974 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహానభలు
జనవరి 25, 26
గుంటూరు ఏకా దండయ్య హాలులో జరుగును.
అధ్యక్షులు : సర్దార్ గౌతులచ్చన్న
ప్రారంభకులు : శ్రీ యం. ఎ. మాణిక్యవేలు
ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవిన్యూ మంత్రి
26 సా॥ 6-00 గం. గాంధీ పార్కులో బహిరంగ సభ
ఇట్లు— యన్. వీరాచారి,
ఆహ్వాన సంఘ అధ్యక్షులు.

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ నిపుణులు.
సంపూర్ణ ఆరోగ్యంపొందండి
వరముల బలహీనతకు, శుక్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగరం-విజయవాడ-3. ఫోన్ : 74658
సంప్రదించువేళలు: ఉ॥ 8నుండి రాత్రి 9-30 వరకు
[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 400 కోట్లు

ప్రణాళిక కేటాయింపులు కాకుండా అదనంగా లభించగలవని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— జంటనగరాల అభివృద్ధికి, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అయిదవ ప్రణాళిక కేటాయింపులు కాక, అదనంగా కనీసం 400 కోట్ల రూపాయల మేరకు కేంద్ర సహాయం లభించగలదని తాను ఆశిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూరు కోట్ల రూపాయల మేరకు సహాయం చేయడానికి కేంద్రం అంగీకరించినట్లు శ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి చేసిన ప్రకటనను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ ప్రస్తావించి, ఇదే రాష్ట్ర అభివృద్ధి అవసరాలగురించి తమ అభిప్రాయాన్ని కలుగజేస్తున్నట్లు చెప్పారు. అందువల్ల శ్రీజనారెడ్డి ప్రకటన నిజమైనదో, కాదో చెప్పవలసిందిగా ఆయన కోరారు.

ఈ ప్రకటనను గురించి తాను శ్రీ జనారెడ్డిని అడుగగా, దాన్ని ఆయన త్రోసిపుచ్చారని, అందువల్ల దానిలో ఏటి నిజం లేదని శ్రీ వెంగళరావు తెలియజేశారు.

కేంద్రం నుంచి పెద్ద ఎత్తున సహాయం లభించగలదని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ జనారెడ్డి తనకు తానుగా ఎందుకు ఖండించలేదు? అని శ్రీ వంకా సత్యనారాయణ ప్రశ్నించగా, ఏడాదికి నూరు కోట్ల చొప్పున సహాయం లభిస్తుందని శ్రీ జనారెడ్డి చెప్పవుండవచ్చునని, అది పత్రికలవారు అర్థంచేసికొని వుండవచ్చునని శ్రీ వెంగళరావు సమాధానం చెబుతూ హైదరాబాద్ కొండాలక్ష్మణ్ అన్నారు.

ప్రధానమైన అంశాలపై అలాంటి ప్రకటనలు చేయవలదని తాను ఈమధ్యనే తన మంత్రివర్గ సహచరులకు చెప్పినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయి పెరేడ్ గ్రౌండ్స్‌లో గత రిపబ్లిక్ దినాడు తన అరెస్టును గురించి ప్రస్తావించి, దాన్ని పరా హక్కుల సమస్యగా చేయడానికి ప్రయత్నించారు.

అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికి ఒక రోజు ముందుగా, అంటే 17 వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు సమావేశం ఏర్పాటు గురించి ప్రస్తావించి, అది లెజిస్లేటర్లకు అసౌకర్యంగా వున్నదని శ్రీ సి. వి. కె. రావు ఫిర్యాదు చేశారు.

అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా పరిషత్తు సమావేశాలు జరవరాదని పరిషత్తు అధ్యక్షులకు ఆదేశాలు పంపగలమని లోగడ ప్రభుత్వం ఇచ్చిన హామీని అయన జ్ఞప్తికి తెచ్చారు.

ఈ విషయం గురించి తాను తూర్పుగోదావరివల్లా పరిషత్తు అధ్యక్షునితో మాట్లాడానని, ఆ రోజు సమావేశం జరగకపోతే, పరుసగా మూడు నెలలు సమావేశాలు జరపనందువల్ల చట్టం ప్రకారం తాను పరిషత్తు చైర్మన్ అవ్వాలి కోల్పోవలసి వచ్చినందువల్ల అప్పటికి పరిస్థితులలో ఈ సమావేశం జరుపవలసి వచ్చిందని ఆయన చెప్పినట్టు శ్రీ వెంగళరావు వివరించారు.

మంత్రుల ప్రయాణభత్యాల హెచ్చింపుకు బిల్లు: అసెంబ్లీలో ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— పెట్రోలు ధర పెరిగిన దృష్ట్యా రాష్ట్ర మంత్రులు, స్పీకర్, చైర్మన్‌లకు ఇచ్చే ప్రయాణ భత్యాన్ని నెలకు 400 రూపాయల నుంచి 750 రూపాయలకు పెంచుతూ ఒక బిల్లును ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

వేతనాల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) చట్టం అనే పేరు కలిగిన ఈ బిల్లు డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ చైర్మన్, చీఫ్‌విప్, గవర్నమెంట్ విప్‌లకు చెల్లించే నెలవారి ఇంటి అద్దె ప్రయాణ భత్యాలను 250 రూపాయల నుంచి 400 రూపాయలకు పెంచడానికి కూడా ఉద్దేశిస్తున్నది.

మూడు ప్రాంతీయ అభివృద్ధిబోర్డుల చైర్మన్‌లకుకూడా మంత్రులతో సమానంగా వేతనాలు, విశేషాధికారాలను ఇవ్వడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దు కావడంవల్ల, ఆ సంఘం చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌లకు చెల్లించే వేతనాలను రద్దుచేయడానికికూడా ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ముఖ్యమంత్రి ఆస్తులు, అప్పుల వివరాలు ప్రధానికి సమర్పణ

తన ఆస్తులు, అప్పులను గురించిన వివరాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి అందచేశానని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో చెప్పారు. అదేవిధంగా ఆ వివరాలను తనకు అందచేయవలసిందని తన మంత్రివర్గ సహచరులను కోరినట్టుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఈ సమాచారం వెల్లడించారు.

మంత్రులు తమ పర్యటనలలో పారిశ్రామికవేత్తలు లేదా ఎయిడెడ్ వ్యక్తుల కార్లను ఉపయోగించరాదని, వారి అతిథులుగా వుండరాదని, ప్రభుత్వ గెస్టుహౌస్‌లలో మకాంచేస్తూ, ప్రభుత్వ వాహనాలను మాత్రమే వినియోగించాలని అన్నారు.

ఈ విషయంపైన తాను పాటిస్తున్నానని, తన సహచరులను కూడా ఇదేవిధంగా చేయవలసిందని కోరానని ముఖ్యమంత్రిచెప్పారు.

శ్రీ ఎల్. నారాయణ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా వెనుకటి ప్రభుత్వంలోని మంత్రులు తమ పర్యటనల సందర్భంలో చేసిన ఖర్చుల వివరాలను సభకు సమర్పించారు.

మార్చి 20వ తేదీ నుంచి 1972మే నెలవరకు 21 మంది మంత్రులు 37.111 రూపాయల 67 పైసలు ఖర్చుచేశారు. అప్పటి ముఖ్యమంత్రికి 6702 రూపాయలు ఖర్చు అయింది.

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు శ్రీ ఎం. నారాయణరెడ్డి అనే సభ్యుని తప్పుగా రిపోర్టుచేస్తే వుండవచ్చునని శ్రీ ప్రశ్నకు సమాధానం చెబుతూ హైదరాబాద్ కొండాలక్ష్మణ్ అన్నారు.

లోని హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌లో రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన బోలేషన్ వార్డు నిధుల కొరతవల్ల ఖాళీగా వుండిపోతున్నదని చెప్పారు.

ముఖ్యమంత్రి వెల్లడి

లోకం తీరు

"రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు 749 కోట్లో ఎంతో బాకీ వుందట. మన వాటాకి ఎంత వస్తుందో చూసి ఇచ్చేస్తారేమో కనుక్కోండి."

అండమాన్స్ రాజధానిలో అగ్ని ప్రమాదం

రెండు కోట్ల ఆస్తి నష్టం

న్యూఢిల్లీ, జనవరి 22— అండమాన్స్ రాజధాని పోర్టుబ్లెయిర్ పట్టణంలో ముఖ్యమైన వ్యాపార కేంద్రంతోసహా కొంతభాగం నేటి తెల్లవారుఝామున ఘోర అగ్ని ప్రమాదం జరిగినట్టు ఇక్కడ కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్‌కు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆ అగ్నిప్రమాదంలో రెండుకోట్ల రూపాయల ఆస్తి నష్టమైనా వుంటుందని స్థానిక అధికారులు అందినా వేస్తున్నట్టు ఆ వార్త ద్వారా తెలుస్తున్నది.

ఆ అగ్నిప్రమాదానికి కారణం ఏంటనే తెలియలేదు. కాని, తీవ్రవాద రాజకీయ శక్తులు విచ్ఛిన్న చర్య కాదని స్థానిక నాయకులు చెప్పలేకపోతున్నారు.

రెండువేల కేంద్ర సాయిటీలతోసహా ప్రధాన వాణిజ్య భవనాలు పూర్తిగా దగ్ధమయ్యాయని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

వ్యాపార కేంద్రంలో ఈ అగ్నిప్రమాదం జరగడంవల్ల దీనిలో అన్ని వస్తువులకు కొరత ఏర్పడవచ్చునని ఆ సమాచారంవల్ల తెలుస్తున్నది.

అధికారి కుమార్తెకి చికిత్స

శాసనమండలిలో తీవ్ర విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ఒక ఉన్నతాధికారి కుమార్తెకు విదేశాలలో వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం పెద్ద మొత్తం సొమ్ము మంజూరుచేయడంపట్ల శాసన మండలిలో నేడు ప్రభుత్వ, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

శ్రీ వెంగళ్‌రెడ్డి ప్రశ్నపై ఈ సమస్య చర్చకు రాగా, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం జవాబు చెబుతూ, కొంతకాలం సంవత్సరాల క్రితం విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడుగా వున్న శ్రీ సి. నరసింహం కుమార్తెకు విదేశాలలో వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం 35 వేలు ఖర్చుచేసిందని చెప్పారు.

దానిపై అంత పెద్ద మొత్తం సొమ్ము ఖర్చుచేయడానికి ప్రభుత్వానికి గల హక్కును గురించి, ఉభయ సభలకు చెందిన సభ్యులు ప్రశ్నించారు. రాష్ట్రంలోని సామాన్య జనానికి కనీస వైద్యసౌకర్యాలు కూడా లభించకపోతుండగా ఆమెకు ఈ అవకాశం ఎలా లభించిందని వారు ప్రశ్నించారు.

హైదరాబాద్ సివిల్ సర్వీస్ నిబంధనల క్రింద ఆ విధంగా ఖర్చు పెట్టారని, అనిబంధనలు ఆంధ్రప్రదేశ్‌కు కూడా వర్తిస్తాయని మంత్రి సమాధానంగా చెప్పారు.

ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి గల అధికారాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ పాలడుగు వెంకటరావు, శ్రీ వెంగళ్‌రెడ్డి ప్రశ్నించగా, మార్క్సిస్టు సభ్యులు శ్రీ గుంటూరు భాస్కయ్య, ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ వి. పి. రామారావు ప్రభుత్వాన్ని విమర్శించారు.

భవిష్యత్‌లో అటువంటి ఖర్చులను అదుపుచేయాలని సి.పి.ఐ. సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ కె. ఎల్. మహేంద్ర సూచించారు.

సభ్యుల అభిప్రాయాలను మంత్రివర్గం మన్నించి, పరిశీలించడానికి మంత్రి అంగీకరించారు.

ఒరిస్సా ఎన్నికలు

భువనేశ్వర్, జనవరి 22— ఒరిస్సాలోని 147 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 24 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నరు శ్రీ బి. డి. జెట్టి ప్రకటన జారీ చేశారు.

నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరి గడువు జనవరి 29. ఉపసంహరణకు ఫిబ్రవరి మొదటి తేదీ.

రాష్ట్రంలో ఇప్పటికి ఆరుసార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. అందులో రెండుసార్లు మధ్యంతర ఎన్నికలు జరిగాయి.

అమెరికాకు ఆరబ్ దేశాల పెట్రోల్ సరఫరాపై నిషేధం

ఈజిప్టు, ఇజ్రాయెల్ ఒప్పందంవల్ల తొలగిపోగలదని స్కాట్ ఆశాభావం

వాషింగ్టన్, జనవరి 22— అమెరికాకు అరబ్‌దేశాల పెట్రోల్ సరఫరాపై విధించిన నిషేధాన్ని తొలగించడానికి గల "ప్రధానమైన అవరోధం" సేనల ఎడనంహరణపై ఇజ్రాయెల్, ఈజిప్టుల మధ్య కుదిరిన ఒప్పందంతో తొలగిపోయినదని నేటి రిపబ్లికన్ నాయకుడు హ్యూస్కాట్ విన్న చెప్పారు.

వైట్‌హౌస్‌లో అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ తన పశ్చిమాసియా యాత్ర గురించి వివరించిన తరువాత ఆయన ఈ విషయం చెప్పారు.

ఇజ్రాయెల్, సిరియాల మధ్య ఒప్పందానికి కూడా అవకాశాలు కలవని కూడా స్కాట్ అన్నారు.

ఈజిప్టు ఇజ్రాయెల్ దేశాలకు రహస్యంగా ఎట్లా హామీలు ఇవ్వలేదు స్కాట్ స్పష్టం చేశారు.

ఈజిప్టు, ఇజ్రాయెల్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ఆ ప్రాంతంలో సాధారణ మానవతా సంబంధాలు నెలకొనడానికి దోహదకారి కాగలదని కూడా తన ఎనకొంచు రోజుల యాత్ర ముగించుకొని ఇక్కడికు రాగానే కిసింజర్ చెప్పారు.

పీకింగ్‌పై సైగాన్ ఫిర్యాదు

త్వరలో భద్రతాసంఘం సమావేశం

న్యూయార్క్, జనవరి 22— దక్షిణచైనా సముద్రంలోని పారాసెల్ దీవులను చైనా ఆక్రమించుకొనడంపై దక్షిణవియత్నాం చేసిన ఫిర్యాదు గురించి చర్చకు భద్రతా సంఘం త్వరలో సమావేశం కావచ్చునని నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

ఈ ఫిర్యాదును పరిశీలించడానికి త్వరగా భద్రతాసంఘం సమావేశం కావాలని భద్రతాసంఘం అధ్యక్షుని కోరేటేమ దక్షిణ వియత్నాం నిన్న ప్రచురించినట్టు డి. పి. ఎ. తెలియజేసింది.

సమితిలో దక్షిణవియత్నామకు పరిశీలకుని హోదా వుందే మినహా సభ్యదేశం కాదు. అయితే సమితి ప్రణాళిక 35వ ఆర్టికిల్ ప్రకారం సభ్యత్వంలేని దేశాలుకూడా భద్రతా సంఘంసమావేశం జరగాలని కోరవచ్చునని సైగాన్ తెలియజేసింది.

భద్రతాసంఘం సమావేశం విషయమై అధ్యక్షుడు గారథాలో పాపియో సభ్యులతో సంప్రతింపులు జరుపుతున్నాడు. సైగాన్ అభ్యర్థన గురించి ముందుగా అయన చైనా ప్రతినిధి హువాంగ్‌హువాన్ తర్వాతారు.

దక్షిణ వియత్నాంకు చైనా హెచ్చరిక

పీకింగ్‌పై జరిగే సైనిక కవ్వింపుచర్యలవల్ల ఉత్పన్నమయ్యే "పరిణామాలకు" పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందని దక్షిణ వియత్నాంను చైనా హెచ్చరించింది.

దక్షిణ చైనా సముద్రంలో వివాదాస్పదమైన పారాసెల్ దీవుల ఆక్రమణను దక్షిణ వియత్నాం తన సాయుధ దళాలను ఎంపినట్టు పీకింగ్ నిన్న ఆరోపించింది.

చైనా, దక్షిణ వియత్నాం సేనల మధ్య గతవారంలో జరిగిన పోరాటంపై చైనా ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

చేలువచేసే చైనా నావలపై కాల్పులు జరపవలసిందిగా దక్షిణ వియత్నాం తన సౌకాదళాలకు ఉత్తర్వులు జారీచేసినట్టు పీకింగ్ ఆరోపించింది.

తమ దళాలు "శత్రువుకు తగు విధంగా బుద్ధిచెప్పినవని" కూడా పీకింగ్ పేర్కొన్నది.

ఆ నాల్గు దీవులు తమవేనని చైనా పేర్కొన్నది.

ఇస్లామాబాద్‌తో సంబంధాలకు ఢాకా కృషి : పాక్ మంత్రి వెల్లడి

ఇస్లామాబాద్, జనవరి 22— పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి బంగ్లాదేశ్ నిర్మాణాత్మకమైన కృషి చేసినట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అజాజ్‌అహమ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

1971 డిసెంబర్ యుద్ధంలో పాకిస్తాన్‌తో లాలూచీపడినట్టు వచ్చిన ఆరోపణపడినవారికి క్షమాభిక్ష మంజూరు చేయాలన్న బంగ్లాదేశ్ నిర్ణయం రూపంలో ఇది కానవచ్చినదని శ్రీ అహమ్మద్ నిన్న పార్లమెంటులో చెప్పారు.

ఇండియా 195 మంది పాకిస్తాన్ యుద్ధఖైదీలను బంగ్లాదేశ్‌కు బదిలీచేసినట్టు పత్రికలలో వచ్చిన వార్తలపై ఒక సభ్యుడు ప్రశ్నించగా ఆ వార్తను ఎవరూ ఖండించలేదని మంత్రి బదులు చెప్పారు.

మాస్కోనుంచి చైనా దౌత్యోద్యోగి బహిష్కరణ

మాస్కో, జనవరి 22— చైనా తర్కుడు ప్రతీకార చర్యగా గూఢచారిచర్యలు జరుపుతున్నారన్న ఆరోపణపై ఒక చైనా దౌత్యోద్యోగిని సోవియెట్ యూనియన్ బహిష్కరించినట్టు కమ్యూనిస్టువర్గాలవారు చెప్పారు.

పీకింగ్ గత శనివారంనాడు అయిదుగురు రష్యా దౌత్యోద్యోగులను దేశం నుంచి బహిష్కరించింది.

పీకింగ్‌కు మాస్కో నిరసన

పీకింగ్‌లోని తమ అయిదుగురు దౌత్యోద్యోగులను బహిష్కరించినందుకు చైనాను సోవియెట్ యూనియన్ నిన్న తీవ్ర నిరసన తెలియజేసింది.

అయిదుగురు దౌత్యోద్యోగులను బెదరించారని, అవమానించారని కూడా రష్యా ఆరోపించింది.

శ్రీలంక ప్రధాని సిరిమావో ఢిల్లీ ఆగమనం

విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ జనవరి 22— శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఇండియాలో పర్యటనకు నేటిసాయంత్రం ఇక్కడికు వచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అస్వస్థులుగా వున్నందువల్ల ఆమెకు విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ స్వాగతం చెప్పారు.

శ్రీమతి సిరిమావోకు స్వాగతంచెప్పిన వారిలో కేంద్ర మంత్రులు, దౌత్యప్రతినిధులు, ఇతర అధికార, అనధికార ప్రముఖులు వున్నారు.

శ్రీమతి సిరిమావో మద్రాసు ఆగమనం

మద్రాసు, జనవరి 22— శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఢిల్లీ వెళుతూ నేటి వుదయం ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు.

అమెకు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షా, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

శ్రీమతి సిరిమావో ఇక్కడ రాజభవన్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ తన ఇండియా పర్యటన జయప్రదం కాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

రెండుదేశాలమధ్య కొద్ది సమస్యలు మాత్రమే కలవని, ఈ సమస్యల గురించి చర్చించడానికి తాను ఢిల్లీ వెడుతున్నానని అమె అన్నారు.

ఢిల్లీ పయనం

శ్రీమతి సిరిమావో బండారునాయకే నేటి ఉదయం 11-30 గంటలకు భారత వైమానిక దళానికి చెందిన విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

శ్రీలంక పత్రికల వ్యాఖ్యలు

శ్రీమతి సిరిమావో బండార నాయకే ఇండియా పర్యటన రెండు ఇరుగు పొరుగు దేశాలమధ్య దృఢమైత్రికి హామీ కాగలదని శ్రీలంక వార్తా పత్రికలు నేడు సంపాదకీయాలు వ్రాశాయి.

రెండు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో సహకారం మాత్రమేగాక, ఆర్థికాభివృద్ధి రంగంలో కూడా సహకరించుకొనగలవన్న ఆశాభావాన్ని "డెయిలీన్యూస్" పత్రిక వెలిబుచ్చింది.

సీనియర్ అధికారుల బదిలీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారానంతరం శ్రీ వెంగళరావు రెండవసారి అరుగురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ హోదాలనుబట్టి డి. ఐ. జి. శ్రీఎస్. జి. ఎడ్ హోంశాఖ సహాయ కార్యదర్శిగా వస్తారు. ఒక ఐ.పి.ఎస్. అధికారిని ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా నియమించడం ఇదే ప్రథమం.

మరి నలుగురు సహాయ కార్యదర్శులను ముఖ్యమంత్రి బదిలీచేసినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

హోంశాఖ సహాయ కార్యదర్శి శ్రీ గురు

(మిగతా 2వ పేజీలో)

పంచాయతీరాజ్ ఉద్యోగుల సర్వీసు సమస్యలు

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— పంచాయతీరాజ్‌లోని వివిధ తరగతులకు చెందిన ఉద్యోగుల సర్వీసు సమస్యలను పరిశీలించడం జరుగుతున్నదని, ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

ఈ విషయమై శాసనసభలో వచ్చిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మిస్తూ అయన ఈ హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల గురించి సభలో సుమారు అరడజను ప్రశ్నలు వచ్చాయి.

స్థానిక పరిపాలన ఇంజనీరింగ్ డిపార్టుమెంటులోని వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందిని ప్రొవెన్షియలైజ్ చేయాలన్న ప్రతిపాదనను అ శాఖ చీఫ్ ఇంజనీరు చేసి దరఖాస్తు గడిచి సంవత్సరానికి ఇంతవరకు ఆ విధంగా చేయడం జరగలేదు. ఆర్థిక క్లిష్టస్థితి కారణంగా ఈ ప్రతిపాదనలను అమోదించలేదు.

అయితే, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలోని శాశ్వతేతర సిబ్బంది సర్వీసులను ప్రొవెన్షియలైజ్ చేసే విషయమై చీఫ్ ఇంజనీర్‌నుంచి ప్రతిపాదనలు అందవలసివుంది.

సమితులు, జిల్లా పరిషత్‌ల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తరువాత మాత్రమే వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందిని ప్రొవెన్షియలైజ్ చేసే ప్రశ్న పరిశీలించబడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేస్తే, ఆ ఉద్యోగి ప్రొబేషన్ గడువు పూర్తిచేసినట్టుగానే పరిగణింపబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అయన ఉటంకిస్తూ, ఈ ఉత్తర్వులు ఎందుకు అమలుపరచడం లేదని ప్రశ్నించారు. ఇందువల్ల హైకోర్టులోవేలాది రిట్ పిటిషన్లు దాఖలు అయ్యాయని అయన ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రి ఈ వ్యవహారం పరిశీలించగలమని వాగ్దానం చేశారు.

కీలేక లెవెల్ వర్కర్లకు ప్రమోషన్ అవకాశాలు మరింతగా కల్పించాలని శ్రీ వంకా సత్యనారాయణతో సహా పలువురు సభ్యులు కోరారు.

సభాపతి శ్రీ పి. రంగారెడ్డి చేసిన ఒక సూచనకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, విలేజి లెవెల్ వర్కర్లను గ్రామ పంచాయతీల ఎగ్జిక్యూటివ్ అధికారులుగా నియమించే సమస్య పరిశీలనలో వున్నదని చెప్పారు.

కాడిపట్నంలో పోలీసు కాల్పులు

ఒకని మృతి

మెహసాన (గుజరాత్), జనవరి 22— కాడి పట్నంలో పోలీసులు కాల్పులు జరపడంవల్ల నేడు ఒకరు మరణించారు

సిద్ధపూర్, కలోర్ పట్నాలలో కూడా ప్రజలు దౌర్జన్య చర్యలకు దిగినట్టు కూడా వార్త లందాయి.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి

శాసనసభలో పలువురు సభ్యుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం నానాటికి పెరిగిపోతుండటం శాసనసభలో పలువురు సభ్యులు నేడు తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

గవర్నర్ ప్రసంగంపై నేడు రెండవ రోజున జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులలో మొదట శ్రీ రంగదాసు ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, ఉద్యోగుల లంచగొండితనం ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం రాకపోవడానికి కారణమైనదని అన్నారు.

ఆ తర్వాత ప్రతిపక్ష సభ్యులు శ్రీ రజబలి శ్రీమతి ఈశ్వరీ బాయి, శ్రీ సి. వి. కె. రావు శ్రీ ఎస్. వెంకటరత్నం మొదలైనవారు అవినీతి పెరిగిపోవడం పట్ల తమ ఆందోళన వెలిబుచ్చారు.

అయితే, ఈ రోజు చర్చలలో కూడా పలువురు సభ్యులు, మాజీ విభజన వాదులను విమర్శించారు.

శ్రీ చీకటి పరశురామయ్యయితే వ్యవసాయంపై పెట్టుబడి పెరిగిపోతున్న రైతు వ్యయాన్ని దృష్టిలో వుంచుకొని వ్యవసాయ ఉత్పత్తులకు సరసమైన ధరలు నిర్ణయించాలని అన్నారు.

శ్రీ రంగదాసు తమ ప్రసంగంలో ఉద్యోగులలో అవినీతి, లంచగొండితనం వల్ల ప్రభుత్వం తనకు రావలసిన ఆదా

(మిగతా 2వ పేజీలో)

పెట్రోల్ ఉత్పత్తుల ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 22—హై స్పీడ్ డీజిల్, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్, లుబ్రికెంట్స్, గ్రీసులు పరిశ్రమలు వినియోగించే పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచారు. ఈ ధరలు రేపటినుంచి అమలులో కివస్తాయి.

ఎరువులకు మినహా ఇతరత్రా వినియోగించే నాఫ్తా ధరను కూడా పెంచారు.

కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖ నేడొక ప్రకటనచేస్తూ క్రూడ్ ఆయిల్ ధర పెరుగుదల వలన ఈ చర్య అనివార్యమైనదని పేర్కొన్నది. కడచిన జనవరినుంచి క్రూడ్ ఆయిల్ ధర రెట్టింపు అయింది.

అయితే, పెట్రోల్, కిరసనాయిల్ ధరలలో మార్పులేదు.

హైస్పీడ్ ఆయిల్ కిలోలీటర్ ధర ఇప్పుడు దాదాపు రు. 232 గా వుంటుంది. నాఫ్తా ధర టన్నుకు 194 రూపాయలు అధనంగా వుంటుంది.

బిటుమిన్ అయా గ్రేడుల ప్రకారం టన్నుకు అదనంగా 310 రూపాయల నుంచి పెరుగుతుంది.

లూబ్రికేటింగ్ ఆయిల్స్ ధర రిఫైనరీల వద్ద టన్నుకు 404 40 అదనమవుతుంది.

ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ ధరను టన్నుకు 337 రూపాయలు పెంచారు. రెండవరకం లూబ్రికేటింగ్ ఆయిల్ టన్ను ధరను 500 రూపాయలు పెంచారు.

1974 జనవరి 23 బుధవారం	1974 జనవరి 24 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ అహోరాత్ర మా॥ 3-33 ఉత్తరాషాఢః సా॥ 4.42 వర్జ్యం: రా॥ 3-07 నుంచి 10-53 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బు॥ పాడ్యమి సా॥ 5-36 శ్రావణం: సా॥ 7-11 వర్జ్యం: రా॥ 11.33 నుంచి 1-18 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సుహృద్భావ పర్యటన

దూరదూరాలలోవున్న దేశాల మధ్య కంటె, ఇరుగు పొరుగున గల వాటి మధ్య పూర్తిగా నూటికి నూరు పాళ్లు సుహృద్భావంతో కూడిన సంబంధాలు అవిచ్ఛిన్నంగా కొనసాగడం కష్టం. అందులో ఒకటి పెద్ద దేశమై, రెండవది చిన్న దేశమైతే వాటి మధ్య ఏదో భయానుమానాలకు అవకాశం ఏదో ఒక సందర్భంలో కలుగుతూ వుంటుంది. పెద్ద దేశం తనపై పెత్తనం చెలాయించడానికి ప్రయత్నిస్తున్నదన్న అనుమానం చిన్న దేశానికి కలగడం పరిపాటి. లేదా, ఏ సరిహద్దు వద్దనో వివాదం బయలుదేరవచ్చు.

దురదృష్టవశాత్తు ఇండియా, శ్రీలంక మధ్య ఇట్టివే ఏవో చిన్న చిన్న అనుమానాలు, విభేదాలు కొంతకాలంగా వున్నాయి. ఉదాహరణకు, ఉభయ దేశాల నడుమగల కచ్చాతీవు విషయమై వృథాగా వివాదం ఉత్పన్నమైంది. అది ఏ దేశానికి పెద్దగా ఉపయోగం లేని చిన్నదీవి. అయితే, దానికి ఏదో కొంత కీలక ప్రాధాన్యం వుండి వుండవచ్చు. కాని, మొత్తంపై అది రెండు ఇరుగుపొరుగు దేశాల మధ్య వివాద కారణం కావలసినంత ప్రాముఖ్యంకలది కాదు. దాన్ని స్నేహపూర్వకంగా పరిష్కరించుకొనడానికి రెండు దేశాలు ప్రయత్నించక పోలేదుగాని, ఆ ప్రయత్నాలు ఫలించ లేదు.

పోతే, ఇండియా, శ్రీలంకల మధ్య ముఖ్యమైన వివాదం శ్రీలంకలోని తమిళ భాషా ప్రజలకు సంబంధించినట్టిది. జీవనోపాధికోసం ఎన్నడో సింహళానికి తరలివెళ్ళిన భారతీయులలో అత్యధిక సంఖ్యాకులకు ఏ దేశపు పౌరస్వత్వం లేదు. వారు భారతీయులని, శ్రీలంక, సింహళం పౌరులని ఇండియా భావిస్తూ వచ్చాయి. చివరికి వారి విషయమై 1964లో అప్పటి భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేమధ్య ఒక ఒప్పందం కుదిరింది. కొందరికి తమ పౌరస్వత్వ మివ్వడానికి సింహళం అంగీకరించగా, మరి కొందరిని స్వదేశానికి పిలిపించుకొనడానికి ఇండియా అంగీకరించింది ఈ తతంగం పదిహేనేళ్ళలో ముగియాలని కూడా అవి నిర్ణయించాయి.

అయితే, కడచిన పదేళ్లలో ఆ ఒప్పందం అమలుజరిగిన తీరు ఇండియాకు ఏమంత సంతృప్తికరంగా లేదు. స్వదేశానికి తిరిగి వచ్చినవారు హెచ్చు మంది వుండగా, కొద్ది మందికి మాత్రమే శ్రీలంక పౌరస్వత్వం లభించింది ఈ లెక్కన మిగిలిన అయిదేళ్ళలో ఈ కార్యక్రమం పూర్తికావడం కష్టం. కిందటి సారి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీలంక సందర్శించినప్పుడు మరి పెక్కుమందిని స్వదేశానికి రప్పించడానికి ఆమె అంగీకరించారు. అయినా, ఈ మొత్తం కార్యక్రమం మందకొడిగా అమలుజరుగుతూ, రెండు దేశాలమధ్య అపోహలకు కారణమౌతున్నది.

ఇండియా, శ్రీలంక మధ్య సలుగుతున్న ముఖ్య వివాదాలు ఈ రెండే మంగళవారం నాడు ఇండియా వచ్చిన శ్రీలంక ప్రధాని శ్రీమతి బండారనాయకే వారంరోజులపాటు ఈ దేశంలో సుహృద్భావ పర్యటన జరపనున్నారు. ఈ సందర్భంగా ఉభయ దేశాల ప్రధానుల మధ్య ఈ రెండు వివాదాల పరిష్కారానికి మరొక గట్టి ప్రయత్నం జరగవచ్చు.

నిజానికి, ఇండియా, శ్రీలంక మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలతో పోలిస్తే, పైన పేర్కొన్న వివాదాలు చాలా స్వల్పమైనవి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో సామరస్యంతో పరిష్కరించుకో దగినవి. రెండూ అలీనదేశాలు, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాలు. వాటి మధ్య రాజకీయ, ఆర్థిక, వాణిజ్యరంగాలలో సహకారానికి విశేషావకాశాలున్నాయి. అగ్రప్రాధాన్యమివ్వవలసింది వీటికేగాని, స్వల్పవివాదాలకు కాదు. శ్రీమతి బండారనాయకే భారత పర్యటన ఫలితంగా రెండు దేశాల పరస్పరమైత్రి, సహకారాలు మరింతగా వృద్ధి కాగలవని ఆశించవచ్చు.

"త్వరగా భూసంస్కరణల అమలు"

గవర్నరు ప్రసంగంపై చర్చ సందర్భంలో అసెంబ్లీలో సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— గవర్నరు ప్రసంగంపై శాసనమండలిలో తర్కా సందర్భంలో శ్రీ పిపర్తి వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ శ్రీ వెంగళరావు నాయకత్వాన్ని కొనియాడారు.

సమర్థుడు, ఉత్సాహవంతుడు, పరిపాలనాదక్షుడు, సమస్యలను ఒక నూతన దృక్పథంలో పరిశీలించే వ్యక్తి శ్రీ వెంగళరావు రాష్ట్ర క్లిష్ట పరిస్థితిలో ముఖ్యమంత్రి కాబడడం హర్షదాయకమని కాంగ్రెసుసభ్యుడు శ్రీపిపర్తి వెంకట సుబ్బయ్య నేడు శాసన మండలిలో ప్రకటించారు.

గవర్నరు ప్రసంగంపై కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై శ్రీ వెంకటసుబ్బయ్య చర్చను ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు. అంధ్రులకు చిరాకు కలించిన ముల్కీనిబంధనలు రద్దుకావడం హర్షదాయకం అన్నారు.

సమైక్య రాష్ట్ర పరిరక్షణకు అమోదించిన షట్సూత్ర పథకంలోని 'స్థానికీకరణ' నిర్వచనం ఉభయ ప్రాంతాల మధ్య భవిష్యత్తులో అనుమానాలకు తావులేకుండా ముఖ్యమంత్రి చూస్తారనే నమ్మకాన్ని శ్రీ పిపర్తి వ్యక్తం చేశారు.

రాయలసీమలో కరవును పారద్రోలటకు ప్రత్యేక శ్రద్ధ, అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఆ ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పాలని అన్నారు.

తర్వాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ లోట పూర వెంకటప్పయ్య ప్రసంగిస్తూ షట్సూత్ర పథకాన్ని చిత్తశుద్ధితో అమలు పరుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

తెలంగాణా ప్రాంతాలనుంచి కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు వచ్చేందుకు వీలుగా కొన్ని ప్రధాన కార్యాలయాలను అక్కడ నెలకొల్పాలని సూచించారు.

ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకుని ముఖ్యమైన మార్పులను గవర్నరు పరిహారాన్ని రూపొందించిన రాష్ట్ర అయిదవ సంవత్సర ప్రణాళికలో చేయాలని కూడా సూచించారు.

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన ఆర్థిక భాగాలను రాబట్టడానికి కృషి చేయాలని శ్రీ వెంకటసుబ్బయ్య కోరారు.

పరిపాలనా యంత్రాంగంలో దుబారాను అరికట్టాలని, ఎరువుల సరఫరా కార్యక్రమం ప్రభుత్వపరంగా జరగాలని, రసాయనిక ఎరువుల కర్మాగారాలను రాష్ట్రంలో నెలకొల్పాలని ఆయన సూచించారు.

జనసంఘం పక్ష సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ, గవర్నరు ప్రసంగం తప్పుల తడక. అబద్ధాలపుట్టలో ప్రారంభమైనదని విమర్శించారు. అక్షరం అక్షరం చదివినా అక్షరాల మధ్య ఏమీ లేదన్నారు.

షట్సూత్ర పథకానికి ప్రజామోదం లభించిందనడం సత్యదూర మన్నారు.

షట్సూత్ర పథకానికి ప్రజల అండ వుండని భావిస్తే, ఈ సభలను రద్దుచేసి, ఎన్నికలు జరిపించాలని కోరారు.

శ్రీ జూపూడి తన ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా సభాధ్యక్షుని స్థానంలోవున్న ఉపాధ్యక్షుడు శ్రీ ముఖానిరీక్షా పలి రేపు సాయంత్రం నాలుగుగంటలవరకు వాయిదా వేశారు.

పరిపాలనను సుభపరిచేందుకు సబ్బుల ఫ్యాక్టరీ

హైదరాబాద్, జనవరి 22— పరిపాలనా యంత్రాంగాన్ని పరిశుభ్రం చేయడానికి రాష్ట్రంలో ఒక సబ్బుల ఫ్యాక్టరీ ప్రారంభించవలసిందని రాష్ట్ర శాసనసభలో ఒక ప్రతిపక్ష సభ్యుడు ముఖ్యమంత్రికి సూచించారు.

గవర్నర్ ప్రసంగంపై నేడు రెండవ రోజు జరిగిన చర్చలో పాల్గొంటూ ఎస్.టి.టి. నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు కుళ్ళు, దుర్వాసన కొడుతున్న రాష్ట్ర పరిపాలనను శుభ్రం చేయడానికి ఒక సబ్బుల ఫ్యాక్టరీ ప్రారంభించాలని ఎత్తిపొడుపుగా అన్నారు.

పెట్రోలు సంక్షోభం గురించి ప్రస్తావి, రాష్ట్ర మంత్రులు గుర్తెరిగిన, పరిపాలనా యంత్రాంగానికి మాత్రం చీకుట్టినట్టయినా లేదని అంటూ శ్రీ శ్రీరాములు నినిమహాశ్చర్య, భాద్య ఎదుట ప్రభుత్వ వాహనాలు నిలిచివుండడం ఎవరైనా చూడవచ్చునని పేర్కొన్నారు.

బంగారం ధర పెరుగుదల

బొంబాయి మార్కెట్‌లో

బొంబాయి, జనవరి 21— బంగారం, వెండి ధర నేడిక్కడ వివరీతంగా పెరిగిపోయింది. పది గ్రాముల బంగారం ధర 422 రూపాయలు కిలో వెండిధర 933 రూపాయలు పుంది. ఎది తులాల విదేశీ బంగారం బిస్కెట్ ధర అయిదు నుంచి అయిదున్నర వేల రూపాయలుంది. నవరసు బంగారం ధర 250 రూపాయలు.

బంగారం ధర పెరుగుదల

పారిస్, జనవరి 21— మార్కెట్‌లో ఫ్రాంక్ విలువను స్వేచ్ఛగా నిర్ణయించుకునేందుకు వీలుగా ఫ్రాన్స్ నిర్ణయం చేయడంతో నేడు మార్కెట్‌లో ఫ్రాంక్ విలువ దాదాపు అయిదు శాతంవరకు పడిపోయింది. డాలర్, బంగారం విలువ మార్కెట్లలో బాగా పెరిగింది

అనేక యూరోపియన్ విదేశీ ద్రవ్యం మార్కెట్లను నేడుమూసివేశారు. ఈ మార్పులను ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి.

జూరిచ్‌లో ఔన్స్ బంగారం ధర 139-141 డాలర్ల వరకు పెరిగింది. 150 డాలర్ల వరకు పెరగవచ్చునని అనుకుంటున్నారు.

కౌన్సిల్‌లో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 21— ముఖ్యమంత్రి: ప్రశ్న హైదరాబాద్‌ది, ఉప ప్రశ్న గుంటూరుది. నేనేమి చెప్పాలి?

ముఖ్యమంత్రి: గుంటూరు కూడా రాష్ట్రంలో ఒక భాగమే అధ్యక్షా.

* * *

శ్రీ సింగిరాజు రామకృష్ణయ్య: విజ్ఞప్తిని చేసుకునే గతి ఉపాధ్యాయులకు ఈ ప్రభుత్వం పట్టించింది.

* * *

శ్రీ వి పి రాఘవాచారి: విద్యాశాఖ మంత్రి పదివింది 30 శాతం అసంతృప్తం.

* * *

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ: గవర్నర్ ప్రసంగం అక్షరం. అక్షరం పదివాడు అక్షరాల మధ్య ఏమీలేదు.

* * *

శ్రీ జూపూడి: ఆర్థిక మంత్రి పేరు తీసివేసి, "అప్పుల మంత్రి" అంటే బాగుంటుంది.

* * *

శ్రీ జూపూడి: ఢిల్లీ దగ్గరనుంచి గట్టి పరకు లంబగొండింపం వచ్చింది.

* * *

శ్రీ జూపూడి, ఆర్థిక, పరిపాలన ఇన్‌స్పెక్టర్లను మామూలు పెరుగుతున్నాయి. అధికారులు అవుతున్నారు.

* * *

శ్రీపతి దుర్గాప్రసాద్: ప్రశ్నలు అమాలు కత్వంలో వున్నాయి. వారికి సిద్ధు అంటే తెలియదు. పాయింట్ అంటే తెలియదు ఫార్ములా అంటే తెలియదు మామెంబర్స్‌కే తెలియదు.

* * *

శ్రీపతి దుర్గాప్రసాద్: వ్యక్తిగతంగా వెంగళరావు మంచివాడే. అయినా మీద మా కేమీ కోపంలేదు.

* * * *

ఎన్ వెంకటరత్నం: ఇందుగల డందు లేదనుచు సందేహము వలదు, లంబగొండి తనం అంటూ వున్నది

* * *

ఎన్. వెంకటరత్నం: ముఖ్యమంత్రి మంత్రులను పెంచడానికి కసరత్తు పడుతున్నారు.

పుదుచ్చేరి ఎన్నికలు: గవర్నర్ ఉత్తరువు

పుదుచ్చేరి, జనవరి 22— పుదుచ్చేరి అసెంబ్లీలోని 30 స్థానాలకు సభ్యులను ఎన్నుకోవలసిందిగా ఓటర్లను కోరుతూ నిన్న రెప్రిజెంట్ గవర్నర్ శ్రీ పెడిలాల్ ఉత్తరువు జారీచేశారు.

మూడవ జనరల్ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 24 వ తేదీన పుదుచ్చేరిలో పోలింగ్ జరుగుతుంది.

నిన్న శాసనసభ్యుల ఒక్కరుడుపాడా నామినేషన్ దాఖలు చేయలేదు జనవరి 28 వ తేదీ నామినేషన్‌లకు చివరి రోజు

విప్లవ రచయిత శ్రీ జీవన్ అరెస్టు

హైదరాబాద్, జనవరి 22— విప్లవ రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ జీవన్ నేడు, అదివారం రాత్రి ఆయన గృహంపై పోలీసులు దాడి జరిపి అరెస్టు చేశారని పౌర స్వాతంత్ర్య సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వెంకటేశ్వర్లు తెలియజేశారు.

శ్రీ జీవన్ ఇంటినుంచి పోలీసులు దాదాపు 100 సాహిత్య గ్రంథాలను ఎట్టుకుపోయారని. అయినను ఇతరదేశ కోర్టులో హాజరు పరచలేదని శ్రీ వెంకటేశ్వర్లు ఆరోపించారు శ్రీ జీవన్‌ను వెంటనే విడుదలచేయాలని అయన కోరారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— గవర్నరు ప్రసంగంపై శాసనమండలిలో తర్కా సందర్భంలో శ్రీ పిపర్తి వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ శ్రీ వెంగళరావు నాయకత్వాన్ని కొనియాడారు.

సమర్థుడు, ఉత్సాహవంతుడు, పరిపాలనాదక్షుడు, సమస్యలను ఒక నూతన దృక్పథంలో పరిశీలించే వ్యక్తి శ్రీ వెంగళరావు రాష్ట్ర క్లిష్ట పరిస్థితిలో ముఖ్యమంత్రి కావడం హర్షదాయకమని కాంగ్రెసుసభ్యుడు శ్రీపిపర్తి వెంకట సుబ్బయ్య నేడు శాసన మండలిలో ప్రకటించారు.

గవర్నరు ప్రసంగంపై కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై శ్రీ వెంకటసుబ్బయ్య చర్చను ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు. అంధ్రులకు చిరాకు కలించిన ముల్కీనిబంధనలు రద్దుకావడం హర్షదాయకం అన్నారు.

సమైక్య రాష్ట్ర పరిరక్షణకు అమోదించిన షట్సూత్ర పథకంలోని 'స్థానికీకరణ' నిర్వచనం ఉభయ ప్రాంతాల మధ్య భవిష్యత్తులో అనుమానాలకు తావులేకుండా ముఖ్యమంత్రి చూస్తారనే నమ్మకాన్ని శ్రీ పిపర్తి వ్యక్తం చేశారు.

రాయలసీమలో కరవును పారద్రోలటకు ప్రత్యేక శ్రద్ధ, అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఆ ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పాలని అన్నారు.

తర్వాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ లోట పూర వెంకటప్పయ్య ప్రసంగిస్తూ షట్సూత్ర పథకాన్ని చిత్తశుద్ధితో అమలు పరుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రైస్ మిల్లులకు లైసెన్సులు

మంజూరుపై త్వరలో ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 22— రాష్ట్రంలో బియ్యం మరలు నడుపుటనెందుకు లైసెన్సులు మంజూరు చేసే విషయం గురించి ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకొంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

బియ్యంమరలకు లైసెన్సులు మంజూరు చేయాలని కోరుతూ శ్రీయుతులు డి. వెంకటేశం, ఎన్. శ్రీనివాసులురెడ్డి సభలో తెచ్చిన నామవాద తీర్మానానికి అయిన సమాధానం చెబుతూ ఈ విషయం తెలిపారు.

లైసెన్సులు లేని కారణాన పెక్కువత్తి మరలు మూలపడి వున్నట్టు సభ్యులు ఫిర్యాదు చేశారు.

వందలాది బియ్యం మరలను లైసెన్సులు లేకుండానే అక్రమంగా నడపడం జరుగుతున్నదని ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ విషయంలో లోటుకు పోవద్దు అని సభ్యులకు సలహా ఇచ్చారు.

రాయలసీమలో నికొన్ని ప్రాంతాల శాంతి భద్రతలను గురించి శ్రీ అనంత వెంకట రెడ్డి తెచ్చిన వాయిదా నామవాద తీర్మానానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమాధానం చెబుతూ ఆ ప్రాంతంలో బాంబులు ఉత్పత్తి చేసేవారు. వాటిని ఉపయోగించే వారితోసహా అందరిని వెతికి పట్టుకోవలసిందని తాను పోలీసు అధికారులకు ఉత్తర్వులు ఇచ్చినట్టు తెలియజేశారు

అక్కడి గ్రామాలలోవున్న పాతకక్షల కారణంగా ఈ అవాంఛనీయ పరిస్థితిపెరుగినట్టు కనుగొనడం జరిగిందని అయన చెప్పారు. విరుదు కక్షల, కర్నూలు అనంతపురంజిల్లాలలో జరిగిన కొట్లాటలలో నాటుబాంబులను ప్రయోగించడం జరిగిందని. వాటి ఫలితంగా 124 మంది మృతి చెందారని అన్నారు

పరిస్థితిని మెరుగు పర్చడానికి తగు చర్యలుతీసుకోవాలని మూడుజిల్లాల పోలీసు అధికారులకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినదని ఈ కారణాన, సభ్యుడు కోరిన విధంగా, దినిరోపం (పోలీసు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయవలసిన అగత్యం వున్నట్లు తాను భావించడంలేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి

(1వ పేజీ తరువాయి)

యంలో కోట్ల రూపాయలు నష్టపోతున్నదని విపరీంచారు.

ముఖ్యమంత్రికి పోలీసు వుండి తన వెంట బయలుదేరితే నగరం నుంచి కర్నూలు వెళ్ళేవరకు కొట్టు పొట్టుగా దోపిడీగా ఎన్నిచోట్ల దీట్లు వేసుకొని ఉద్యోగులు లంచాలు వసూలుచేస్తున్నారో చూపించగలనని అయన సవాల్ చేశారు.

ఆహారసంస్థ కొనుగోలు, అమ్మకం విధానాలు లోపభూయిష్టంగా వున్నాయని విమర్శిస్తూ "అక్కడి పున్నవాళ్ళు తమ తాత సొత్తులాగా ప్రజల సొమ్మును అప్పుపెడుతున్నారు." అని శ్రీ రంగదాసు అన్నారు

ప్రజా సమస్యలు ప్రభుత్వం సకాలంలో పరిష్కరించి ఆందోళనలకు అవకాశం లేకుండా చూడాలని. ఇందుకుగాను సమిష్టిగా మంత్రులంతా కృషి చేయాలని అయన పేర్కొన్నారు

శ్రీపతి దుర్గాప్రసాద్ ప్రసంగిస్తూ విశాఖపట్నం జిల్లాలో కరవు ఎదురవకుండ అధిక దిగుబడిని పెంచాయిందాలని కోరారు గోదావరి నదీజలాలను విశాఖపట్నం తరలించే కార్యక్రమం తక్షణం చేపట్టాలని ఆమె కోరారు

శ్రీ శ్రీరాములు

శ్రీ ఎ. శ్రీరాములు చూచాయగా ఆంధ్ర ఉద్యమంలో అక్రమంగా, నిరాక్షిణ్యంగా పోలీసులు జరిపిన కాల్పులలో మృతిచెందిన వారిపట్ల సానుభూతి తెలిపే ఒక వాక్యం కూడా గవర్నరు ప్రసంగంలో లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. నాయకులంటూ ఓటరేగినవారు ఉన్యాయాలు చేసేందుకు జనాన్ని సమీకరించిన ఉద్యోగుల సంఘ నాయకుడు శ్రీ ఐ బి రామకృష్ణారావును తిరిగి నియమించే విషయం మాజీ విద్యామంత్రులైన మంత్రులెవరూ శ్రద్ధ చూపలేదు అని శ్రీ శ్రీరాములు అన్నారు.

ఎన్నులు వేయడం ద్వారానే అధికారం పెరుగుతుందనే సిద్ధాంతాన్ని విమర్శించి లాభపాటిగా ఉండే ఎర్రిపనులు నెలకొల్పిన అధికారాన్ని ప్రభుత్వం పెంచుకోవాలని ఆయన అన్నారు అవినీతి, లంచగొండి తనాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు

శ్రీ సి. బి. కె. రావు

శ్రీ సి.బి.కె. రావు మాట్లాడుతూ శాసన సభకు వాస్తవరూపం అడపొట్టుగా వాడుతున్నదని. అది ప్రజాప్రతినిధుల వ్యవస్థ అని భావించడంలేదని అన్నారు. దేశమంతటా కేంద్రం నుంచి రాష్ట్రం వరకు దాదాపు అవినీతిమయంగా తయారవడంపట్ల శ్రీ రావు తమ విచారం వ్యక్తం చేశారు

శ్రీ పిడిపాటి ప్రభాకరరావు ప్రసంగిస్తూ, ప్రభుత్వ యంత్రాంగంలో ఎక్కడా జాగ్రత్త, బంధుప్రీతిని, లంచగొండితనాన్ని అంతమొందించాలని పర్యాటించారు. శ్రీ ఐ బి రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలో నిధుమించాలని ఆయన సూచించారు.

హార్టికల్చరు సభ్యుడు శ్రీ పంగా సుబ్బారావు మాట్లాడుతూ, భూసంస్కరణలు కేవలం బూటకమని అభివర్ణించారు.

గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం అభివృద్ధికి ప్రభుత్వం అధిక శ్రద్ధతో కృషి చేయాలని శ్రీ పి దామోదరరావు పేర్కొన్నారు.

కరవు పనులకు కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని అయన ఫిర్యాదుచేశారు.

నల్ల బజారు ఆర్థిక వ్యవస్థ

పశ్రదాబాద్, జనవరి 22— "మొత్తం భారతదేశంఆర్థిక వ్యవస్థ నల్లబజారు ఆర్థిక వ్యవస్థ" అని తమిళనాడు రవాణా శాఖ మంత్రి శ్రీ ఎస్ రామచంద్రన్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో వ్యాఖ్యానించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అయన ఒక ప్రశ్నకు బదులుచెబుతూ బస్సు, ట్రక్కు టైర్ల విషయంలో బహిరంగ మార్కెట్‌లో కొరత కలదని మంత్రి అంగీకరించారు.

బహిరంగ మార్కెట్‌లో టైర్లు లభ్యంకానప్పటికి. "అధికధరలకు" టైర్లులభిస్తున్నవని మంత్రి చెప్పారు. మోటారు శకటాల సంఖ్యనుబట్టి టైరు సరఫరా చేయవలసిందిగా తాము కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు శ్రీ రామచంద్రన్ వివరించారు.

అధికారుల బదిలీలు

(1వ పేజీ తరువాయి)

దానము, ఆరోగ్య, హౌసింగ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల పరోక్ష కార్యదర్శిగా నియమించారని ఈ వార్తలు తెలిపాయి

ఈ శాఖలను ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి శాఖగా పేరు మారుస్తాయి.

సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయ వ్యవహారాలు) పరోక్ష కార్యదర్శి శ్రీ వణరూని నారాయణరావును ప్రభుత్వ ప్రధాన రైతెక్టరుగా నియమించారు.

ఒక ఐ ఎస్ ఎస్. అధికారి ఈ పదవికి ఇష్టపడినప్పటికీ, అది బాధ్యతలు, పెద్ద బడ్జెట్‌తో కూడిన ఉద్యోగం

ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో మూడు వేలమంది కార్మికులు ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలు వుండేందుకువీలుగా ప్రెస్‌కు సీనియర్, పరిపాలనాదక్షుడు, సేవ్రరీ అయిన అధికారిని నియమించాలని తాను అభిలషిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆంధ్రజ్యోతి ప్రతినిధితో అన్నారు.

లమ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరుగావున్న శ్రీ సి ఎస్. శాస్త్రి సాధారణ పరిపాలనా శాఖ సహాయ కార్యదర్శిగా శ్రీ నారాయణరావు స్థానంలో నియమించారు.

ఆహార వ్యవసాయశాఖ పరోక్ష కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆనంద శ్రీ శాస్త్రి స్థానంలో నియమితులయ్యే అవకాశంవుంది

నాలుగైదేళ్ళుగా సస్పెన్షన్‌లోవున్న డి ఐ జి శ్రీ నారాయణస్వామికి తిరిగి ఉద్యోగం లభించవచ్చు.

కేవలం పోలీసు గృహనిర్మాణ వ్యవహారాలు చూసేందుకు ప్రత్యేకంగా డి ఐ జి ని నియమించే అవకాశం కూడా వుంది

సూరత్‌లో పోలీసు కాల్పులు

సూరత్, జనవరి 22— సూరత్‌లోని సుంచెరవురా ప్రాంతంలో నేటి ఉదయం గృహదహనాలకు యత్నించిన అల్లరి మూకలపై పోలీసులు కాల్పులు జరిపారు

ఈ సందర్భంలో గాయపడినవారితో సహా 23 మందిని అరెస్టుచేశారు నిన్నటి నుంచి సూరత్‌లో పోలీసులు కాల్పులు జరపడం ఇది మూడవ సారి ఇది ఇలా వుండగా, పట్టణంలో నేటి సాయంత్రం 2.00 గంటల నుంచి నాల్గుగంటల వరకు కర్ఫ్యూ విధించారు.

గత రాత్రి సూరత్‌లోని గోపీపురా ప్రాంతంలో దుకాణాలపై కొంతమంది దుండగులు దాడిచేయగాపోలీసులుకాల్పులు జరిపారు.

ఫర్నేస్ ఆయిల్ బదులుబొగ్గు

రాష్ట్రాలకు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, జనవరి 22— ప్రపంచ పెట్రోలు సంక్షోభం దృష్ట్యా 'ఫర్నేస్ ఆయిల్'కు ప్రత్యామ్నాయంగా బొగ్గును వినియోగించడానికి వీలుగా సత్వర చర్యలను గైకొనవలసిందిగా కేంద్ర పారిశ్రామిక కాభివృద్ధిశాఖ మంత్రి శ్రీని. సుబ్రహ్మణ్యం నేడు రాష్ట్రప్రభుత్వాలను కోరారు.

రాష్ట్రాల పరిశ్రమల మంత్రులు పాల్గొంటున్న ఇక్కడ ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం, అవసరాలంటే ఈ సంవత్సరం పెట్రోలియం ఉత్పత్తులు తక్కువగా లభ్యం కాగల మూడనలుగ్గున్నాయని చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా అస్వస్థతకు గురికావడం వల్ల ఆయన ప్రసంగాన్ని పరిశ్రమల కార్యదర్శి చదివారు.

విద్యుదుత్పాదనలో ఉపకరించే ఫ్యూయెల్ ఆయిల్ కొరత ముఖ్యంగా దాదాపున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు 1973లో ఎనిమిదికోట్ల టన్నులు ఉత్పత్తి అయిన బొగ్గును ఈ సంవత్సరం తొమ్మిది కోట్ల టన్నులకు పెంచాలని. ఫ్యూయెల్ ఆయిల్‌కు ప్రత్యామ్నాయంగా బొగ్గును వినియోగించవచ్చునని అయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు, వివిధ ప్రభుత్వ రవాణా సంస్థల వాహనాలను తగిన విధంగా నిర్వహించడంద్వారా పెట్రోలు వినియోగాన్ని తగ్గించేలా చూడవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను అయన కోరారు.

యు.పి.లో 607 మంది నామినేషన్లు

లక్నో, జనవరి 22— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేయడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన మొత్తం 607 మంది నామినేషన్‌లు దాఖలుచేసినట్టు నిన్న ఇక్కడి ఎన్నికల డైరెక్టర్ కార్యాలయానికి అందిన వార్తలు తెల్పుతున్నాయి. వారిలో ఇండిపెండెంట్లు హెచ్చుగా వున్నారు. దాదాపు 400 నామినేషన్లు వారినుంచే అందాయి

జనసంఘం తరపున 101, పాత కాంగ్రెసు తరపున 88, బి.కె.డి. తరపున 56 నామినేషన్లు వచ్చాయి

కాంగ్రెసు పార్టీ నుంచి 29, స్వతంత్ర పార్టీ నుంచి 29, సి.పి.ఐ. నుంచి అరు నామినేషన్‌లు అందాయి.

నిన్న నామినేషన్ వేసిన ఎమ్మెల్యేలలో శ్రీ రాంపాల్‌త్రివేది ఒకరు. ఈయన లక్నీగర్ మహానగర నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు. లక్నో తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయడానికి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్వరూపరాణిక్షత్రి నామినేషన్ వేశారు.

మార్క్సిస్టు అభ్యర్థుల జాబితా

ఇండియా మార్క్సిస్టు పార్టీ ఉత్తరప్రదేశ్ శాఖ అసెంబ్లీ ఎన్నికలకు 36 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను నిన్న ప్రకటించింది. ఇందులో ముగ్గురు అభ్యర్థులు సి పి ఐ అభ్యర్థులతో పోటీచేస్తున్నారు.

పార్టీ సభ్యుడు శ్రీ తంగూరి రాజ్ తిరిగి మహోబా రిజర్వ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటన

అలహాబాద్, జనవరి 22— పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడి మాట్లాడుతూ, కాంగ్రెసుతో తమ పార్టీ కలిసిపోవడం అసంభవమని ఉదాటించారు

ఇక్కడి జరిగిన బహిరంగ సభలో తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు పూర్తికాగానే రెండు కాంగ్రెసు పార్టీలు కలిసిపోగలవని కొందరు వ్య

ప్రభుత్వ అభిశంసనకు కౌన్సిల్‌లో తీర్మానాలు

సంఖ్యాబలం తక్కువైనందున నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ప్రభుత్వాన్ని అభిశంసించేందుకు ప్రతిపక్షాలు మూడు తీర్మానాలు ప్రవేశపెట్టడానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంవల్ల కౌన్సిల్ మండలి నిన్న అనుమతి నిరాకరించింది

వ్యవసాయేతరావసరాలకై విద్యుచ్ఛక్తిని పెంచినందుకు శ్రీ ఎల్. ఎస్. రాజు, నిరుద్యోగ సమస్యున్న ప్రభుత్వంలోని వైఫల్యాలు ధిక్కరించడానికి ఉపక్షేపించడం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూముల అమ్మకాన్ని నిరవధికంగా నిషేధించడంవల్ల ప్రభుత్వానికి నిరవధి తెలుపుతూ శ్రీయుతులు డి సూర్యప్రకాశరెడ్డి, వై. వి. రంగారెడ్డి, ఎల్. ఎస్ రాజు, జూపూడి యజ్ఞనారాయణ మూడు అభిశంసన తీర్మానాలు ప్రతిపాదించేందుకు సభను అనుమతి కోరారు.

తీర్మానం ప్రతిపాదించడానికి 20 మంది సభ్యులు అవసరం కాగా, కేవలం 17 మంది మాత్రమే తీర్మానాలకు మద్దతుచ్చినందువల్ల అనుమతి నిరాకరిస్తున్నట్టు సభాధ్యక్షుడు శ్రీ కోట రామస్వామి ప్రకటించారు.

భూముల అమ్మకం చట్టం నిషేధంపై ప్రతిపాదించిన తీర్మానంపై మాత్రం బదులు జనసంఘం సభ్యులు మద్దతు ప్రకటించారు. మిగిలిన ప్రతిపక్ష సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు

పోలీస్ సంక్షేమ నిధి రాఫిల్ టిక్కెట్లు

విరివిగా కొనాలని ప్రజలకు ఐ. జి. విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22— ఆంధ్రప్రదేశ్ పోలీస్ సంక్షేమార్థమై నిర్వహిస్తున్న రాఫిల్ టిక్కెట్లు విరివిగా కొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్‌సలాంఖాన్ మొన్నటి విజ్ఞప్తి చేశారు.

రాఫిల్ ద్వారా కోటి రూపాయలు వసూలుచేయాలన్న లక్ష్యం నిర్ణయించబడింది

దీనిలో 40 లక్షల రూపాయలు బహుమతులు తదితర ప్రదానాలకు పోను మిగిలిన 60 లక్షల రూపాయలు సంక్షేమ నిధికి కేటాయిస్తారు

దేశంలో నిర్వహిస్తున్న ఏ రాఫిల్‌లో ఇవ్వని మొత్తం అయిదు లక్షల రూపాయల ప్రథమ బహుమతిగా నిర్ణయించారు. బహుమతులకింద మొత్తం 12.5 లక్షలు వంచిపెడతారు

రాఫిల్ డ్రా మార్చి 31వ తేదీన జరుగుతుంది.

'టైమ్స్ ఆఫ్ ఇండియా' వార పత్రికల నిలిపివేత

కాగితం కొరత కారణంగా

బొంబాయి, జనవరి 22— ముద్రణ కాగితం కొరత ఫలితంగా టైమ్స్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అయిదు వారపత్రికల ప్రచురణను నిలుపుదలచేయడానికి నిర్ణయించారు.

దీనివల్ల సుమారు 450 వందలమంది ఉద్యోగులు తాత్కాలికంగా పని కోల్పోయారు.

ఈ పత్రికల ప్రచురణలో నిలుపుదల ఒక వారంనుంచి నాలుగు వారాల వరకు వుంటుందని ప్రచురణ కర్తలు బెన్నెట్ కోల్‌మన్ సంస్థ ప్రతినిధి చెప్పారు

ఇంగ్లీషులో ఫిల్మ్ ఆఫ్ ఇండియా, దర్శకుడు, సినీమా థియేటర్, మాధురి పత్రికలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది.

వరంగల్ ఆటోనగర్ పథకం పూర్తికి విజ్ఞప్తి

వరంగల్, జనవరి 22—వరంగల్ ఆటో నగర్ అసోసియేషన్ ప్రతినిధివర్గం ఒకటి శాసనసభ్యుడు శ్రీ ఉమారెడ్డి నాయకత్వాన ఇటీవల ముఖ్యమంత్రిని కలుసుకుని, ఆటోనగర్ ఎఫర్‌కి నిధులు లభించేలా చేయవలసిన అవసరాన్ని వివరించారు. ఈ ఎత్తకంవల్ల 800 మందికి జీవనోపాధి లభిస్తున్నదని వారు పేర్కొన్నారు

ఈ విషయమై సానుభూతితో పరిశీలించి, లోగడ వర్తీ తీసుకోగలమని ముఖ్యమంత్రి ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు

ఆర్థిక మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి, రవాణా మంత్రి శ్రీ జె చొక్కారావుకు కూడా మోటార్ వర్కర్స్ యూనియన్ తరఫున ఈ ఎత్తకం పూర్తి గురించి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది

విశాఖ-పోర్టుబెయిర్ ప్రయాణీకుల నౌక సర్వీసు ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 22 — 23 వందత్సరాల అనంతరం నిన్న తొలిసారిగా ప్రయాణీకుల నౌక "అండమాన్" పోర్టు బ్లెయర్‌కు ఇక్కడనుంచి వచ్చింది.

పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ టి కె రావు, సర్వీసు ప్రారంభం మాతనగా రిబ్బన్ కత్తిరించారు

జనవాక్యం

పాఠశాలకు ఎదురుగా సారాదుకాణం

ఇక్కడి ఒంగోలు జిల్లా ప్రకాశంజిల్లా పేట్ మునిసిపల్ హైస్కూలు వున్నది దానికి ఎదురుగానే ప్రభుత్వం సారా దుకాణం వున్నది పాఠశాలకు ఎదురుగానే సారా దుకాణం వుండటంతో సారా త్రాగడానికి జనం రావడం, త్రాగి అసభ్యకరంగా మాట్లాడడం, తగవులు పడడం విద్యార్థులు చాలదూరంగా వున్నది. విద్యార్థుల తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక ఎంతో బాధపడుతున్నారు

సారా దుకాణాలు ఎదురుగా వున్న పాఠశాలలు కనీసం ఎత్తివేయించవలసిందిగా రాష్ట్రానికి సంబంధించిన అధికారులను ప్రార్థిస్తాను.

రగిరెడ్డి లక్ష్మీరావు,

కార్యదర్శి, జిల్లా యువజన కాంగ్రెస్, శ్రీకాకుళం.

34 లక్షలతో నెల్లూరుజిల్లాలో దబ్బతోటలు

గూడూరు, జనవరి 22— నెల్లూరు జిల్లాలో దబ్బతోటల పెంపకానికి 34 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్, కలెక్టర్ ఎక్స్ అఫీషియో అసిస్టెంట్ అయిన శ్రీ కె. వి. నరసింహస్వామి తెలియజేశారు. ఎకరానికి మూడువేల రూపాయల చొప్పున ఇచ్చే ఈ పథకం నాలుగు సంవత్సరాలపాటు అమలులో వుండగలదని, కోవూరు, నాయుడుపేట మినహా జిల్లాలోని మిగిలిన అన్ని సహకార భూమి తనఖా బ్యాంకులను ఋణదరఖాస్తులను సేకరించవలసిందిగా ఆదేశించడం జరిగిందని చెప్పారు.

ఈ డబ్బు మంజూరుకు పాంకేతిక సంబంధమైన క్లియరెన్స్ ఇచ్చే నిమిత్తం రిజర్వుబ్యాంకు, అగ్రికల్చరల్ రిహైనాన్సింగ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారుల బృందం ఒకటి ఫిబ్రవరి నెలలో జిల్లాలో పర్యటించనున్నది మొక్కలను కొనుగోలుచేసి, భూమిని తదనుగుణంగా చేయడానికి ఇతరత్రా పనులకు ఈ మొత్తం ఉద్దేశించబడిందని శ్రీ స్వామి పేర్కొన్నారు

గూడూరు భూమి తనఖా బ్యాంకు కార్యక్రమాలను సమీక్ష సంఘం సమావేశంలో సమీక్షిస్తూ శ్రీ స్వామి పై విషయాలను వెల్లడించారు

బ్రాంచి ప్రెసిడెంట్ శ్రీపై. వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ 1973-74 లో మొత్తం 10 లక్షల రూపాయల ఋణంలో ఇంకా 90 వేల మాత్రమే వసూలు కావలసివున్నదని చెప్పారు.

రెండు నూతులు లేదా ఫిల్టర్‌పాయింట్ల సహాయ మెయ్యి అనుగుణ చూరం వుండాలనే నిబంధన ఋణం మంజూరు చేయడంలో పెద్ద అవరోధంగా వుందనిఆయనఅన్నారు.

నిధుల తరగతులు

నెల్లూరు జనవరి 22— జనతా కుటుంబ నియంత్రణ లంబంధించి వి. ఇరి. విద్యార్థులకు ఒక రోజు శిక్షణ తరగతులను శ్రీ వి కొరకృష్ణమూర్తి ప్రారంభోత్సవంచేశారు.

శ్రీయుతులు కె సూర్యనారాయణ, డి నాగన్న, ఎస్. శ్రీనివాసమూర్తి కుమారి ఎ. భూదేవి వివిధ అంశాలపై ప్రసంగాలు చేశారు.

పరికరాల పంపిణీ

నెల్లూరు నాయీ బ్రాహ్మణుల సంఘం లోని 42 మంది సభ్యులకు 5 వేల రూపాయల ఖరీదు చేసే సెలూన్ పరికరాలను, ఒక నాపనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య చేతుల ఇక్కడ అందజేశారు.

పంచాయతీ అధికారులు

మొన్న ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో జరిగిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, డివిజనల్ పంచాయతీ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ కె ఓబయ్య ప్రసంగిస్తూ పంచాయతీలను చక్కగా నిర్వహించడంలో అధికారుల ప్రధాన పాత్రను నిర్వహించవలసి వుంటుందని పేర్కొన్నారు

స్థానిక గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీ కె జేడ్సు కూడా మాట్లాడారు

సాయుధ పోలీసుల సమక్షంలో శిస్తులవసూళ్లు

శ్రీకాళహస్తి తాలూకాలో అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి జనవరి 22— చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి తాలూకాలో పూర్వపు జమీందారు గ్రామాలలో దళారులుగా పేరుకుపోయి, లెక్కలు సక్రమంగా లేని శిస్తులు, బకాయిలను అకాలంలో ఎక్కువ భాగం పైన్లు ఎండిపోయి దుర్భరపరిస్థితులకు లోనైనందువల్ల సాయుధ పోలీసు బందోబస్తుతో, అధికారులు ప్రత్యక్షమవుతున్నారు.

గ్రామాలలో గౌరవంగా బ్రతికే కుటుంబాలవారు సయితం. బలవంతం చేయించుకొని, అవమానాలకు గురవుతూ. ఎగ. నట్ర పెట్టి మూడు రూపాయల వడ్డీకి పైకం తెచ్చి దుబారాకులతో చెల్లిస్తున్నారు

ముఖ్యమంత్రి వెంటనే ఒక్క నెల అయినా గడువు ఇవ్వనిదే రైతాంగం ఈ గడ్డు పరిస్థితిని దాటలేదు

ముఖ్యంగా ప్రభుత్వం ఉన్నతాధికారులు ఇట్టి కరిస ఉత్తర్వులను ప్రత్యేక దాడులను శనగవంట రైతు చేతికి వచ్చాక చేయవచ్చునని రైతులు అభిప్రాయపడుతున్నారు.

అవినీతికి వ్యతిరేకంగా సత్యాగ్రహానికి నిర్ణయం

మహబూబ్‌నగర్, జనవరి 22— "పరిపాలనలో పెచ్చు పెరిగిపోతున్న అవినీతి"కి వ్యతిరేకంగా ఏప్రిల్‌నెల మూడవ వారంలో సత్యాగ్రహం జరపాలని మహబూబ్‌నగర్ జిల్లా కన్‌స్ట్రక్షన్ క్లర్క్స్ అసోసియేషన్ కార్యవర్గం పిలుపునిచ్చింది

మొన్న ఇక్కడ సమావేశమైన అసోసియేషన్ కార్యవర్గం మరొక తీర్మానంలో జిల్లా వెనుకబడినదనాన్ని తొలగించేందుకు గద్వాల్ తాలూకాలోని జూరాల ప్రాజెక్టును చేపట్టవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారుల ఉద్యోగాల భర్తీకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22—రాష్ట్రంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారుల పోస్టులను నింపవలసిందిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బాదం శ్రీరామమూర్తిరెడ్డిగారు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ సర్వీసు ఉద్యోగుల సంఘం ఎక్కిన అధ్యక్షులు శ్రీ కె. వి. సుబ్బారావు కార్యదర్శి రామమూర్తి ఒక వినతిపత్రం సమర్పించారు.

విశాఖ రేవులో పేరుకుపోయిన సరుకు నిల్వలు

ఆహార సంస్థపై కార్మిక నాయకుని ఎమర్శ

విశాఖపట్టణం, జనవరి 22—రేవులో దిగుమతి అయిన ఆహారధాన్యాలు ఎరువులను భారత ఆహార సంస్థ వెంటనే తరలించక పోవడంవల్ల బహిరంగ స్థలంలో కుప్పలుగా పేరుకుపోతున్నాయని విశాఖపట్టణం రేవు కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. శ్రీధర్ నిన్న పేర్కొన్నారు.

రేవు అధికారులు సగటున రోజుకు 3600 టన్నులు సరకు విడుదలచేస్తుండగా, ఆహార సంస్థ కేవలం 2700 టన్నులు మాత్రమే తరలించగలుగుతున్నదని ఆయన పత్రికలవారికి వివరించారు ఆహారధాన్యాలు స్థలంలో కాని, గిడ్డంగులలో కాని ప్రస్తుతం మొత్తం 32 వేల టన్నుల ఆహారధాన్యాలు, ఎరువులు నిల్వవుండిపోయాయని ఆయన ఎత్తిచూపారు.

రేవు వెలువల రాయితీ రేట్లకు లభ్యమయ్యే గోదాం సౌకర్యాలు వుపయోగించుకోవడం ద్వారాను, కార్మికుల సంఖ్య పెంచడంద్వారాను రేవులో పేరుకుపోయిన నిల్వలను తొలగించ వచ్చునని ఆయన సూచించారు.

శ్రీకాశవాణి

గురువారం, జనవరి 24

విజయవాడ

ఉ॥ 8.20 చెండులూరి డి నాగయ్య: నాదస్వరం. 12.05 జితేంద్ర అభిషేకి. 12.40 మీ సమస్య — మా సమాధానం: డాక్టరు వె. మధుసూదనరావు ఫిల్మ్ గీతాలు 1.20 చిత్రతరంగిణి. సా॥ 6.30 చిన్నతల్లుల మహిళా మండలి కదంబ కార్యక్రమం. 7.15 వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు—చెరకు సాగు 4 వ భాగం. 9.15 తరువాత. ఆకొండ వెంకటరావు లంగ్ల ప్రసంగం

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.30 పాలేటి బ్యాండ్‌గానం. మ॥ 12.05 ఎస్. ఎల్. గానసరస్వతి. 1.10 చిత్రసీమ. 1.30 వి. రామచంద్ర ధార్వాడ్. సా॥ 6.20 గ్రామీణ శ్రీలు—పంచ సంక్షేమ పథకాలు ప్రసంగం. 7.15 సంకర జొన్న విత్తనాల ఉత్పత్తి ప్రసంగం: మామిడితోటలలో తేనె మంచు పనివరుసం. 7.45 చి తపిమ. 8.00 కంటే జబ్బులు—ప్రసంగం డాక్టరు ఎం. వెంకటరావు. 8.15 లలిత సంగీతం: వై. శారదాదేవి. 8.30 నర్తనశాల ఉన్న ఎన్నుకు తల్లి ఆరోగ్యం: ప్రసంగం. 8.45 జానపద గేయాలు ఆనందమోహన్, కోపెల శాంత, నళిని. 9.15 టి ఆర్. మహాలింగం వేణువు. 9.15 అఖిలభారత నాటకం.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 సేలం ఎస్. జయలక్ష్మి, కమలా కైలాసనాథన్. 7.20 జి. డి. గోపాలన్. రత్నాంగం రామన్. 7.45 కడలి సంగీత్ ఎస్ వెంకట్రామన్: గాత్రం. మ॥ 12.04 పోలంగం ఎస్. మంగళం: గాత్రం. 12.50 శ్రీరంగం ఎస్ గోపాలరత్నం. 1.04 చిత్రగానం. 1.30 ఎటూరి గోపాలకృష్ణ: వయోలిన్. 4.04 ఇందిరా మణులనాథన్. సా॥ 5.04 ప్రేమా రాజ్ నాయుడు: గాత్రం. 6.05 చిత్రగానం. 8.04 ఎంఎల్ సుందరం అయ్యర్: వయోలిన్. ఎం. ఎస్ గోపాలకృష్ణన్: వయోలిన్ టి వి. గోపాలకృష్ణన్ మృదంగం. 10.00 చిత్రగానం 10.30 తురయూర్ రాజగోపాలశర్మ. అరియక్కుడి రామానుజ అయ్యంగారి.

మద్రాస్ — బి

సా॥ 4.13 అజల బిమిక. 6.01 పాశ్చాత్య సంగీతం. 6.30 ఎలిజబెత్ జడ నిరక్షరత నివారణకు సూచనలు. 9.15 స్పాట్ లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

ఫెర్రర్ పౌరసత్వం సమస్యపై పరిశీలన

కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— నిన్నటి సమావేశంలో ఫెర్రర్ భారత పౌరసత్వానికి పెట్టుకున్న దరఖాస్తుపై ప్రభుత్వం పరిశీలించేటప్పుడు, ఫెర్రర్‌పై ప్రజలకు వున్న అభిప్రాయాన్ని, కలెక్టరు నివేదికను, అయనపై ఆరోపణలను పరిగణనలోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శాసనమండలిలో ప్రకటించారు.

ఎల్బీ స్టేడియం సమయంలో శ్రీయుతులు డి. సూర్యప్రకాశరెడ్డి, జూపూడి యజ్ఞనారాయణ వేసిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, పౌరసత్వానికి ఫెర్రర్ పెట్టుకున్న దరఖాస్తును 1971లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసుచేసినందని తెలిపారు కాని అప్పటినుంచి ఇప్పటివరకు జరిగిన అంశాలు కూడా పరిగణనలోనికి తీసుకుని తగు నిర్ణయం చేస్తామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు

అనంతపురంలో ఆయన నివాసగడువు వచ్చే మార్చి చివరాఖరులో ముగుస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు

ఆయనకు పౌరసత్వం ఇవ్వడం, చేసిన తప్పులకు ముడిపెట్టవద్దని శ్రీ గంటూరు దామన్న చేసిన సూచనకు రిండింటికి అవినాభావ సంబంధం వుంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

శాసనమండలి సూచన అధ్యక్షవర్గం నియామకం

హైదరాబాద్, జనవరి 22—రాష్ట్ర శాసనమండలి అధ్యక్షవర్గానికి ఈ కింద్రివారిని నియమిస్తూ అధ్యక్షుడు శ్రీ లోటరామస్వామి నిన్న ఒక ప్రకటన చేశారు

శ్రీ విపర్తి వెంకటసుబ్బయ్య, శ్రీమతి కె కనకరత్నమ్మ, శ్రీ ఎస్. టి. వి. విద్యాసాగర్, శ్రీ గంటూరు దామన్న.

రాష్ట్రం క్రీడల పోటీలలో తంతి,తపాలాజట్లు గెలుపు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

కాకినాడ, జనవరి 22—మొన్న ఇక్కడ ముగిసిన ఎనిమిదవ రాష్ట్ర వార్షిక క్రీడా పోటీలలో హైదరాబాద్ తంతి, తపాలా శాఖ జట్లు విజేతలు. స్త్రీల పోటీలలో రెండింటిలో గెలుపొందింది తూర్పుగోదావరి జిల్లా క్రీడాసంస్థ ఇంటర్—డి. డి. ఆర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి

ఈ పోటీలలో 16 కొత్త రికార్డులు నెలకొల్పడం జరిగింది హైదరాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడాకారులు జరిగిన ఇదే మొదటిసారి. 27 సంస్థలనుంచి 560 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

హైజంపులో ఇరేడి, బాలికల్లోనే కె. ఇమ్మాన్యుయేల్, పాలిపుటలో ఎం. ఎస్ ఆర్. ప్రసాద్ కొత్త రికార్డులు నెలకొల్పారు.

ఇరుకుపుర పోటీలలో పశ్చిమమధ్య రైల్వేకు చెందిన సురేష్ శ్రీల 200 మీటర్ల పరుగులో కనకవల్లి మూడు రికార్డులను నెలకొల్పారు. తుదిపోటికి చెందిన డి జి కె మూర్తి క్రాస్‌బార్‌లో పాత రికార్డును అధిగమించారు. హైజంపులో ఇంటర్—జి. డి ఆర్. కప్పు చెందిన సత్యనారాయణమూర్తి కొత్త రికార్డును నెలకొల్పారు.

ఇంటర్—జి. డి ఆర్. కప్ బాలుర ఛాంపియన్‌షిప్‌ను 96 పాయింట్లతో గెల్చుకొనగా, బాలికల్లో రైల్వే మిక్సెడ్ అప్పర్ ప్రైమరీ స్కూలు బాలికల టైటిల్‌ను 42 పాయింట్లతో గెల్చుకున్నది

తూర్పుగోదావరి కలెక్టరు శ్రీ ఎస్. రంగారావు అధ్యక్షత వహించారు. బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీమతి ఇందిరా రాజన్ బహుమతులను ఎంచిపెట్టారు.

తిరుపతి రథోత్సవ ప్రమాదంలో మృతులు

కుటుంబాలకు ఆర్థిక సాయం పరిశీలనకు మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 22—తిరుపతి రథోత్సవం ప్రమాదంలో మృతిచెందిన, గాయపడినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసేవిషయం ప్రభుత్వం పరిశీలించగలదని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ నాగి సూర్యనారాయణరాజు నిన్న అసెంబ్లీలో శ్రీమతి టి అనసూయాదేవికి చెప్పారు

శ్రీ డి వెంకటేశం ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి అయన ప్రకటన చేస్తుండగా, శ్రీమతి అనసూయాదేవి మంత్రిని మొన్న జరిగిన ప్రమాదంలో తనవారు కోల్పోయిన, గాయపడినవారికి ఎంతైన డబ్బు ఇచ్చారో మీకు తెలుసుగదా మరి తిరుపతి దేవస్థానం కూడా డబ్బు వున్న దేవస్థానం. మరి కొంత ఎక్కువ డబ్బు ఎందుకు చెల్లించకూడదు" అని ప్రశ్నించారు.

తప్పిపోయినవారికి వెయ్యి రూపాయల చొప్పున దేవస్థానం చెల్లించినట్టు మంత్రి చెప్పారు. గాయాలు తగిలినవారికి 150 నుంచి 250 రూపాయలవరకు ఇచ్చామని, ప్రమాదంలో కాలు పోయిన ఒకరికి రెండు వందలరూపాయలు చెల్లించామని అయన వివరించారు

డ్యూటీలో వున్న పోలీసులు, స్కౌట్లు తమ విధులను సరిగా నిర్వర్తించలేదని శ్రీ వెంకటేశం చేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు

డాక్టర్ రామానుజరావు

సాహిత్య అకాడమీ కార్యదర్శిగా ఎన్నిక

హైదరాబాద్, జనవరి 24— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గం నిన్న సమావేశమై శ్రీదేవులపల్లి రామానుజరావును కార్యదర్శిగా ఎన్నుకున్నది. శ్రీ బోయి భీమన్న సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

అంధ్ర. ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రతినిధులుగా సాధారణ మండలికి డాక్టరు తూమాటి దోణప్ప, డాక్టరు పి. శ్రీరామచంద్రుడు, ప్రొఫెసరు వి. ఎం. రెడ్డి ఎన్నికయ్యారు.

రాష్ట్రం నెలువలినుంచి సాధారణ మండలికి శ్రీ పిలకా గణపతిశాస్త్రి (మద్రాసు), శ్రీ డి. వేణుగోపాలాచారి (బెంగుళూరు) రాష్ట్రంనుంచి శ్రీ ఎం. విశ్వేశ్వరరావు, శ్రీ ఎస్ ఎస్ కృష్ణమూర్తి, శ్రీ జె. బాపు రెడ్డి కోఆప్టు అయ్యారు.

డాక్టరు శివాకర్ల వెంకటావధాని "మహా వక్త", డాక్టరు పి యోధారెడ్డి "నభోయక వక్త"గా ఎన్నికయ్యారు

అర్థిక కమిటీకి కార్యక్రమ కోర్టు ప్రతి నిధిగా డాక్టరు వి రామరాజు ఎన్నికయ్యారు

రాష్ట్ర లలిత కళా అకాడమీ సాధారణ మండలికి, అకాడమీ ప్రతినిధిగా శ్రీమతి భానుమతి రామకృష్ణ ఎన్నికయ్యారు.

సగరంలోని కళాశాల అధ్యాపక సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22— శ్రీమతి సత్యమ్మ సరసింహారావు కళాశాలను స్వాధీనంచేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆ కళాశాల అధ్యాపక సంఘం నేడొక విజ్ఞప్తిచేసింది.

కళాశాల వ్యవహారాలు పూర్తిగా దిగజారిపోయాయని, మూడువేల విద్యార్థులు, 80 మంది అధ్యాపకులు, తదితరి మూడవ, వార్షిక తరగతి సిబ్బంది తమ్మిస్తు ఈ కళాశాలతో ముడిపడి వున్నాయని వారు పేర్కొన్నారు.

వర్గీకృత ప్రకటన

చేలము ప్రకటన

గుంటూరు కాలూకా పట్టిపెదకూరు గ్రామములో సి. నె. 337 దు లో ఎ. 0—70 సెంట్లన్నూ అందులో యున్న (1) పేలు గోపాల రెడ్డుగారి పెద్ద వామాయిలోబోలు మరియు వెంకాయి పెదబాబు వారు వారిదగినవారు అ వ్వా న్న క్రింది దు. 2.000—00 రిపాజిట్ చేసి పాటలో పాల్గొనవలయును. వారు బరిపాటలు వారు ముందు తెలియచేయవలయును ది 30-1-1974 తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలు సమయము మిట్టమీద వారుజరుపబడును.

మిగిలు వివరములు

1. 90' బావు 70' పెల్లుగల రాతి గోడలతో కట్టబడిన పేలు.
2. 42 అడుగుల పెరేటు.
3. 3 అడుగులగల చెట్లు రాయి.
4. 1 అడుగులగల రోపు.
5. 20 H. P కరెంటు మోటారు ఇజి.

పట్టిపెదకూరు. తేది 11-1-74 — మన్నవ చిన్నారావు, పెద్ద రంగ వారసులు

అంధ్రజ్యోతి జనవరి 23, బుధవారం 3వ పేజీ

చినకాకానివద్ద 18కోట్లతో టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీ

గుంటూరు జనవరి 22— ఇక్కడికు సమీపంలోని చినకాకాని గ్రామంవద్ద 18 కోట్ల రూపాయల పెట్టుబడితో టైరులు, ట్యూబుల కర్మాగారం ఈ ఏడాదిలోనే నెలకొల్పడం జరుగుతుంది

ఇక్కడి 15 రోజులపాటు జరిగే బిజినెస్ డెవలప్‌మెంట్ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టరు నేడు ప్రారంభించి ఈ విషయం వెల్లడించారు

కొత్తగూడెంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం

అధికారి వివరణ

ఖమ్మం, జనవరి 22—పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో కొత్తగూడెంను చేర్చడం జరిగిందని అక్కడి పరిశ్రమలు నెలకొల్పేవారికి ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ ఇస్తుందని పరిశ్రమల డైరెక్టర్ శ్రీ వి ఎస్. కృష్ణన్ తెలియజేశారు.

మొన్న కొత్తగూడెం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌వద్ద పారిశ్రామికవేత్తలను, చిన్న తరహా పారిశ్రామికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ కృష్ణన్ స్థానికంగా లభించే ముడి పదార్థాలు అవసరమైన పరిశ్రమలను, నిత్య జీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను నెలకొల్పవలసిందని సూచించారు

సింగరేణి బొగ్గు గనులకు అనుబంధ పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా కూడా ఆయన సలహా ఇచ్చారు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు నీటికొరత సమస్య పరిష్కారం అయ్యేటు చూడగలనని శ్రీ కృష్ణన్ హామీ ఇచ్చారు.

ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పారసారథి అధ్యక్షత వహించారు.

చిట్ ఫండ్ కంపెనీ రికార్డులు స్వాధీనం

ఖమ్మంలో ఒక చిట్ ఫండ్ సంస్థ రికార్డులను బట్స్ రిజిస్ట్రార్ తనిఖీచేసి, ఆంధ్రప్రదేశ్ చిట్ ఫండ్ చట్టం 1971కి విరుద్ధంగా వున్నాయని ఆరోపణపై ఆ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది

పొదుపు ఉద్యమం

ఖమ్మంజిల్లా బూదుంపాడు సమితి గ్రామాలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 34 క్యుమిలేటివ్ టైమ్ డిపాజిట్ అక్కౌంటును, 105 సేవింగ్స్ బ్యాంకి అక్కౌంట్లను గ్రామీణులచే ప్రారంభించేయడం జరిగింది

మహబూబాబాద్ సమితిలో బరాయిల వసూళ్ళు

మహబూబాబాద్, జనవరి 22— ఇటీవలనే మహబూబాబాద్ వి. డి ఓ పదవిని స్వీకరించిన శ్రీ హేమచందరరావు తమ సిబ్బంది తోడ్పాటుతో రిండు లక్షలకుపైగా ఋణాల బకాయిలను వసూలు చేశారు

హైదరాబాద్ వైద్య ఉద్యోగుల సంఘం సమావేశం

హైదరాబాద్, జనవరి 22— రెండు రోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం హైదరాబాద్ విభాగం బదవ సమావేశం ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో 24, 25 తేదీలలో జరుగుతుంది.

24 వ తేది సాయంత్రం 5.30 గంటలకు ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు సమావేశాన్ని ప్రారంభిస్తారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ అధ్యక్షత వహిస్తారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఆర్ వి. స్వామి ప్రసంగిస్తారు.

దేశంలోని యాత్రాకేంద్రాలకు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు బదులు దూరిజం మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన విమానం సర్వీసులు నడిపే విషయం పరిశీలనలో కలదని ఎయిర్‌లైన్స్ చెయిర్మన్ శ్రీ పి. సి. లాల్ ప్రకటించినట్టు మద్రాసు వార్త.

ఒంగోలులో రెండు కార్ల దొంగతనం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

ఒంగోలు, జనవరి 22— ఒంగోలులో కదిచిన 20 వ తేదీన రెండుకార్లు దొంగతనాలు జరిగాయి. వీటిలో మోటారు వాహనాల ఇన్‌స్పెక్టరు శ్రీ కె. మాధవరావుకు చెందిన కారును గుండ్లపల్లివద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు దొంగిలింపబడిన రెండవ కారు శ్రీ మద్దాలి రామలింగానికు చెందినది.

ఒంగోలు డి ఎస్. పి. శ్రీ ఆర్. టి. మాట్రెడ్డి పర్యవేక్షణలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్పెక్టర్ శ్రీ ఎ బ్రహ్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్—అటవీశాఖ వేలం ప్రకటన

సంద్యాల డివిజను యొక్క సంద్యాల వెలుగోడు, జి ఎం. రేంజీలలో వి 1974—75 సంవత్సరమునకు కలప, పోలు, వంట చెరకు మరియు చిల్లర వలపాయ వస్తువులు కూపులను 25—2—1974వ తేదీ ఉదయం 11 గంటల నుండి సంద్యాల జిల్లా అటవీ కార్యాలయము వద్ద సం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-పాడి అభివృద్ధి శాఖ

కర్నూలు డెయిరీ, కర్నూలు.

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డెయిరీ కర్నూలు మేనేజరుగారిచే పాములపాడు నుండి కర్నూలుకు పాలు లారీల ద్వారా రవాణా చేయబడును ది. 16-2-74 సాయంత్రము 3.00 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడినవి.

పని వివరములు	లారీ నిలగవలసిన దూరము	డిపాజిట్టు కట్టవలసిన మొత్తము
పాల సేకరణ కేంద్రముల నుండి భత్తీ పాలక్యాన్లను తీసుకొని వచ్చుటకు తిరిగి ఖాళీక్యాన్లు తీసుకొనిపోవుట	దాదాపు 250 కి.మీ. రోజుకు రాను పోను మొత్తము దూరము (రెండు ట్రిప్పులు)	రు. 1,000/- (వెయ్యి రూపాయలు)

2 టెండర్లు 16-2-74 సాయంత్రము 3-30 గంటలకు టెండరుదారులు లేక వారి తరపున వచ్చినవారి సమక్షమున తెరువబడును.

3 టెండరు రేటు ప్రతియొక్క కి.మీటరుకు ఎంతకాపలయునో తెలుపవలెను.

4. టెండరుదారులు రూపాయలు వెయ్యి (అక్షరాల వెయ్యిరూపాయలు) రెవిన్యూ డిపాజిట్టుక్రింద జమకట్టి ఆ పదరు తలాపున టెండరుఫారమునకు జతచేసి పంపవలెను.

5. టెండరుదారులు అస్థి సర్టిఫికెట్టు, ఆదాయపు పన్ను బాకీలేదు అను సర్టిఫికెట్టు టెండరు ఫారమునకు జతచేయవలెను.

6. టెండర్లలో సూచించిన దూరము కొన్ని పాల సేకరణ కేంద్రములు తెరువబడుట వలన హెచ్చును. కొన్ని పాల సేకరణ కేంద్రములు మూసివేయబడుటవలన తగ్గును.

7. టెండరుదారునియొక్క నియామకపు తేదీనుండి కంట్రాక్టు కాలము ఒక సంవత్సరము మాత్రమే.

8. ఆమోదింపబడిన టెండరుదారు ప్రభుత్వము ఇచ్చు మొత్తములో 5% సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను.

టెండరు ఫారములు మరియు టెండరు కండిషను వివరములు క్రిందచూపబడిన అధికారిగారి కార్యాలయము నుండి 1-2-74 మొదలు ఆఫీసు పనిచేయు వేళలలో (ఆదివారములు ఇతర ప్రభుత్వ సెలవులలో తప్ప) పొందవచ్చును.

డా॥ వి. రాజగోపాలరాజు,
మేనేజరు,
ప్రభుత్వ డెయిరీ, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పశు సంవర్ధక శాఖ

షార్ట్ టెండరు నోటీసు

తేదీ 12-1-1974

1974 ఫిబ్రవరి మరియు మార్చి నెలల కాలములో సెంట్రలైజ్డ్ సీమెన్ కలెక్షన్ సెంటరుకు వరిగడ్డి Peddy straw సప్లయిచేయుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు మరియు షరతుల కొరకు రు. 5-15 లు (అయిదు రూపాయల పదిహేను పైసలు) మనీ ఆర్డరుద్వారాగాని, స్వయంగాగాని చెల్లించి సెంట్రలైజ్డ్ సీమెన్ కలెక్షన్ సెంటర్, గన్నవరం, కృష్ణా జిల్లా, వారి కార్యాలయము నుండి, కార్యాలయము పనివేయు ఏ రోజునైనా పొందవచ్చును. వరిగడ్డి సప్లయి చేయుటకుగాను రు. 500/- లు (అయిదు వందల రూపాయలు మాత్రం) ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లించాలి.

టెండర్లు 6-2-1974 తేదీ సాయంత్రం గం. 4.00 ల వరకు తీసుకోబడి, తిరిగి అదేరోజు సాయంత్రం గం. 4.00 లకు తెరువబడును.

లైవ్‌స్టాక్ ఆఫీసర్,
i/C సెంట్రలైజ్డ్ సీమెన్
కలెక్షన్ సెంటర్, గన్నవరం.

Printed and Published by
K. L. N. Prasad at Andhra
Printers Ltd., Vijayawada-1
Editor :
Narla Venkateswara Rao

విజయవాడ-మేనక(A.C)లో
పర జనుల కోరికపై
ప్రతిరోజు ఉదయం గం. 11-30 లకు
ప్రత్యేక అటలు కలవు

ఏ సు ప్ర భు వు

కలర్ స్టుడియో కలర్ — తెలుగు — హిందీ

గమనిక

22-1-74 తేదీ ఆంధ్రజ్యోతిలో "ఉపాధ్యాయులకు లిబరలైజ్డ్ పెన్షన్ ఫారములు" అన్న ప్రకటనలో అడ్డము ఈదిగువవిధంగా చదువుకోవలయును.

"ఉపాధ్యాయ" ప్రచురణలు, సూర్యారావుపేట-విజయవాడ-2.



అప్పర (ఎ.సి.)లో
25-1-74 నుండి
మ్యాట్నీతో ప్రారంభము

—అనుపమ

"ఆంధ్ర జ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

ఏ వయస్సులోనైనా నవయవ్వనానికి...ఆనందంగా,ఉల్లాసంగా జీవించటానికి

స్ట్రైనెక్స్

అన్ని వయసులలోని పురుషులు మరియు స్త్రీలకు పూర్తి సుఖప్రదమైన జీవితానికి వన మూలికతో తయారైన శక్తివంతమైన ఔషధము పరిచయం. పేరైన వన మూలికలు, ఖనిజములతో కూడినవి. భారత దేశపు ప్రాచీన వైద్యులచే స్ట్రైనెక్స్ తయారీ. స్ట్రైనెక్స్ మిమ్మల్ని శక్తివంతంగా యువ్వనంగా వుంచుతుంది. మిమ్మలను ధృఢంగా బలంగా చేస్తుంది. జీవితపు ఆనందాలను పొందటానికి స్ట్రైనెక్స్ మహోన్నతమైన శక్తినిస్తుంది. ఆయువు మిమ్మల్ని అన్ని విధాల స్ట్రైనెక్స్ తయారు చేస్తుంది.

స్ట్రైనెక్స్‌తో యువకులుగా అనుభవముపొందండి! యువకులుగాకండి!

వనమూలికల ఔషధాలతో తయారు చేయుటలో జాండు హౌస భారత దేశములో ప్రఖ్యాతి వహించినది

జాండు ఫార్మస్యూటికల్‌వర్క్స్ లిమిటెడ్,
బొంబాయి-400 025, ఇండియా.

సేల్స్ డిపో: 3-2-840, కాచిగూడ, వీరసావర్కర్ రోడ్, హైద్రాబాద్-27

స్టాకిస్టులు: మెస్సర్స్ దామోదర్ & కం., 10/94 మెయిన్ బజార్, విజయవాడ

ప్రతి చోట లభించును.

మా పట్టాదారులకందరకు

మా క్షమాపణ - వివరణ

మాకు సాధ్యమైనదంతా చేస్తున్నాము — కాని పరిస్థితి నిజంగా మా చేయిదాటిపోయింది

జీవిత భీమా కార్యాలయంలో పని అంతా స్తంభించిపోయిన కారణంగా మీకు చెప్పరానంత బాధ ఏర్పడిందని మాకు తెలుసు. మీరు తెలుసుకొని తీరవలసిన కొన్ని యదార్థ విషయాలను వివరిస్తున్నాము.

జీవిత భీమా సంస్థ "లాక్‌అవుట్" ప్రకటించడానికి కారణం :

అదనంగా రు. 12 కోట్ల మొత్తానికి రాగల విధంగా, భత్యాలలో పెరుగుదలను యూనియన్‌ల వారు కోరుతున్నారు. ఇంతగా అత్యధికమైన భారాన్ని పట్టాదారు ఎందుకు భరించాలి? తనదగ్గిర పనిచేసే ప్రతివారికి నెలసరి పగటున రు. 115 లను అదనంగాను, మొత్తం భత్యాల సొమ్మును అదనంగా రు.6 కోట్లవరకు పెంచడానికిన్నీ జీవిత భీమా సంస్థ తాను ప్రత్యామ్నాయంగా చేసిన ప్రతిపాదనలతో విద్రోహపడింది ఇలాగ భత్యాల మొత్తం రు. 6 కోట్లవరకు పెరిగింది అంటే అర్థమేమిటి? ఒక నౌకరు (వ్యూన్) జీతం మొత్తం (రాబడి మొత్తం) రు. 390 (కనిష్ఠం)గా, రు. 726 (గరిష్ఠం)గా పెరుగుతుందన్నమాట. ఒక సహాయక శ్రేణిలోనే గుమాస్తా జీతం మొత్తం (రాబడి మొత్తం) రు 467 (కనిష్ఠం)గాను, రు. 1447 (గరిష్ఠం)గాను పెరుగుతుందన్నమాట. ఇది కాకుండా, మూడు, నాలు తరగతుల పనివారిలకు డియర్‌నెస్ అలవెన్సు జీవనమూల్య ప్రమాణంతో నేరుగా లంకెలా చేయబడి ఉంటుంది. అనగా, జీవనమూల్య ప్రమాణం పెరిగినప్పుడల్లా, తదనుగుణంగా జీతాలుకూడా పెరుగుతూపోతవి. ఇంతటి రాబడులను తక్కువ జీతాలని ఎవరైనా పొరపాటుగానైనా అనగలరా ?

జీవిత భీమా సంస్థలో జరిగే ఆందోళన—మీకు కలిగే నష్టం :

ఎవరైనా తనిపోతాడు-పట్టాల కాలం పూర్తి అవుతుంది. వారి డబ్బును పట్టాదారులు తీసుకోవాలని కోరుతారు. కాని జీవిత భీమా సంస్థలో పని చేసేవారు పనినంతా స్తంభింప చేస్తూఉంటే పట్టాదారులకు అవసరానికి వారి సొమ్ము చేతికి రాదు. ఈ ఆందోళనంతా త్వరలోనే పరిష్కారమైపోగలదనే ఆశతో మా ఆఫీసర్లు ఇంత పని ఒత్తిడికి సాధ్యమైనంతవరకు తట్టుకుని తంటాలుపడుతున్నారు. పరిస్థితులు యథాస్థితికి రావడమేగాకుండా, ఇంకా మెరుగుగా ఉండగలవనికూడా ఆశిస్తున్నారు.

ఒక విజ్ఞప్తి

ఆందోళన వర్ధతులను విరమించుకోవలసిందిగా తన పనివారందరికీ జీవిత భీమా సంస్థ విజ్ఞప్తి చేస్తున్నది. ఎంతో మందికి వృత్తిని, ఉపాధిని కల్పించడమేగాకుండా, లక్షలాది పట్టాదారులకు భద్రతను ఇస్తున్నదని కూడా వారు ఒక క్షణం ఆలోచించవలసిందిగా కోరుతున్నది దేశాభ్యుదయానికి సొమ్ము చేస్తున్నదని కూడా వారు గ్రహించాలని ఆశిస్తున్నది.

జీవిత భీమా సంస్థవారు, వారి పనివారు తమ భేదాలను పరిష్కరించుకునే వరకు— ఇది త్వరలో జరిగాలని మా ఆశయం— కొంచెం ఓర్పు వహించి మాతో సహకరించవలసిందిగా పట్టాదారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

భారతీయ జీవిత భీమా సంస్థ

శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ కోవారి



తెనాలి మునిసిపాలిటీ

నోటిఫికేషన్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుటయేమనగా, 1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని 83 వ సెక్షన్ ననుసరించి మునిసిపల్ కౌన్సిల్ వారు మునిసిపల్ పరిధులలోని భవనములు, స్థలములు, ఖాళీ నేలలపుమీద 1920సం॥ ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ చట్టములోని 95 సెక్షన్ ననుసరించి ప్రస్తుతమున్న విద్యా పన్ను రేటును ఈ క్రింద వివరించిన విధముగా హెచ్చించుచూ సదరు రేటును ది. 1-4-74 నుండి విధించుటకు ది. 10-1-74 తేదీ నెం. 700 రు గల కౌన్సిల్ వారి ప్రత్యేక సమావేశములో తీర్మానించి యున్నారు. మునిసిపల్ కౌన్సిల్‌వారి పై తీర్మానము ప్రకారము అస్థివన్ను విధించబడునని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని 81(2) సెక్షన్ ననుసరించి ఈ నోటిఫికేషన్ ప్రచురింపదగినది

కౌన్సిలు వారు పైన తీర్మానించిన విధముగా మునిసిపల్ ఏరియాలో 1-4-74 నుండి సదరు పన్ను విధించుటకు అక్షేపణలు ఎవరికైన ఉన్నయెడల సదరు అక్షేపణలను తెనాలి మునిసిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారికి లిఖితపూర్వకముగా ఈ నోటిఫికేషను ప్రచురించబడిన 30 దినములలోగా దాఖలు చేసుకొనవలెను. గడువు దాటిన తరువాత వచ్చిన అక్షేపణలను విచారణకు స్వీకరించబడవు.

	ప్రస్తుతమున్న పన్ను రేటు	ప్రతిపాదించిన కొత్త పన్ను రేటు
1. భవనములపై. అద్దెకిచ్చిన ఖాళీ నేలయందు మరియు వ్యవసాయ భూములపై	అస్థివన్ను పై 10% సర్చార్జీ విధించబడినది	సంవత్సరపు అద్దె విలువ పై 8%
2. ఖాళీస్థలములపై	—డిటో—	క్యాపిటల్ వాల్యూ పై ¼%

(సం) బి. రామమూర్తి, బి. ఏ.

మునిసిపల్ ఆఫీసు,
తెనాలి
ది. 17-1-1974.

కమిషనరు మరియు
స్పెషల్ ఆఫీసరు,
తెనాలి మునిసిపాలిటీ.

విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.

45* పైసలకు 10

వి.ఎస్.టి తయారీ

*విస్తారము చెయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసారం)

CMVS-91-158